సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/
ఆదివారం • 25 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 209 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

అమరావతి అదిరింది



విశాఖలో మూడు రోజులపాటు జరుగనున్న భాగస్వామ్య సదస్సులో అమరావతి నమూనాను తిలకిస్తున్న విదేశీ ప్రతినిధులు . -ఫోటోగ్రాఫర్, న్యూస్‌లీడర్

ముచ్చటగా మొదలైన
మూడవ సీఐఐ సదస్సు

- ప్రారంభించిన ఉప రాష్ట్రపతి వెంకయ్య
- ఏపీ ప్రభుత్వ విధానాలపై పుస్తకం విడుదల చేసిన ముఖ్యమంత్రి
- ఆకట్టుకున్న కియో కార్ల ప్రదర్శన



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: పెట్టుబడుల సేకరణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సీఐఐతో కలిసి చేపట్టిన మూడో భాగస్వామ్య సదస్సు శనివారం నుంచి నగరంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. దీని కోసం అధికార యంత్రంగా విశేషమైన ఏర్పాట్లు చేసింది. ఆర్కే బీచ్‌కు సమీపంలో ఉన్న ఏపీఐఐసీ స్థలంలో జరుగుతున్న ఈ సదస్సు కోసం భారీ భద్రతను నెలకొల్పారు. గడిచిన రెండు పర్యాయాలు నిర్వహించిన సదస్సులకు కూడా ఈ స్థలమే వేదికగా నిలిచింది. ఈ సదస్సును ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభించారు. అలాగే సభా స్థలికి ముందుగా కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు చేరుకోగా మధ్యాహ్నం 12గంటలకు ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు విచ్చేశారు. కాగా మొదటిసెషన్ మధ్యాహ్నం

మిగతా 2లో ▶

రాజ్యసభ ఎన్నికల్లో
వైసీపీకి ఒకటి కన్ఫామ్..?
టీడీపీ 2 స్థానాల అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ



న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలు ఎన్నికల రాకముందే రసవత్తరంగా మారాయి. విభజన హామీల అమలుకానీ నేపథ్యంలో కేంద్రానికి, రాష్ట్రానికి విభేదాలు కొనసాగుతోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లోనూ వేడికాగుతోంది. ప్రతిపక్ష నేత జగన్ తన ప్రజాసంకల్పయాత్రతో ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ మరోపక్క హెూదా కోసం, విభజన హామీల అమలు కోసం పార్లమెంట్‌లో ఎంపీలతో

మిగతా 7లో ▶

ఇదేనా నిఘా



- నగరంలో ప్రముఖులు
- బెంబేలెత్తిస్తున్న దొంగలు
- 8 లక్షల విలువైన గంధం చెట్లు నరికివేత
- విశాఖ మర్రిపాలెంలో సంచలనం
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు



విశాఖ క్రైం,న్యూస్‌లీడర్ : ఒక పక్క చూస్తే సీఐఐ సదస్సు నేపథ్యంలో నగరానికి ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా అతిరథమహారథులందరూ

మిగతా 7లో ▶

మరో ఎగవేత ఆణిముత్యం

ఓబీసికి టోకరా ఇచ్చిన వజ్రాల వ్యాపారి
రూ. 389 కోట్ల మేర మనీ లాండరింగ్




ఢిల్లీ: బ్యాంకులకు టోకరా ఇవ్వడం, వందల కోట్లకు ఎగనామం పెట్టడం సాధారణ విషయంగా మారిపోయింది. నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ వేల కోట్ల కుంభకోణం తాలూకు ప్రకంపనల వేడి ఇంకా చల్లాకరముందే మరో డైమండ్ వ్యాపారిపై సీబీఐ శుక్రవారం కేసు నమోదు చేసింది. ఈ వ్యాపారి బుట్టలో మరో ప్రభుత్వ

మిగతా 7లో ▶

బీదోళ్ల ఇంటిపై
పచ్చకావరం

- సామాన్యుల ఇళ్లు కబ్జా చేసి అమ్మకుంటున్న టీడీపీ నాయకుడు
- కమిషనర్ సంతకం ఫోర్జరీ.. నకిలీ పత్రాలు సృష్టి
- లక్షన్నర నొక్కేశాడు.. 28వ వార్డు టీడీపీ అధ్యక్షుడు
- వ్యవహారం బయటపడేసిరికి సాకుగా అధికారుల పేర్లు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జెఎన్ఎన్‌యూఆర్ఎం పథకంలో భాగంగా ఒక పేద కుటుంబానికి ప్రభుత్వం కేటాయించిన ఇంటిని, ఒక వార్డు టీడీపీ అధ్యక్షుడు అమ్ముకుని సొమ్ము చేసుకోవడం గాజువాక దరి తలారివాని పాలెంలో చోటు చేసుకుంది. తెలుగుదేశం పార్టీలో ఉన్నాననే కావరంతో అతడు ఇష్టాను సారం ఆక్రమణలు చేస్తున్నాడు. అతడి కబ్జా వ్యవహారలపై గతంలో పలుకేసులు కూడా ఉన్నాయి. అతడు ఎలాంటి వాడంతే ఆఖరకు ఒక ఆటో డ్రైవర్ ఇంటిని కబ్జా చేసే శాడు. ఇప్పుడు తాజాగా ఒక వృద్ధురాలి



కరణం సత్తమ్మ


మిగతా 2లో ▶

సొంత ప్లానుకు
వింత మార్పు

- ఏపీఐఐసీలో గెడ్డకు అడ్డుగోడ
- యతిరాజు వింత స్కెచ్



జెడ్ఎం యతిరాజులు



జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను

గాజువాక, న్యూస్‌లీడర్ : జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను రూపొందించి కచ్చితంగా అమలు చేయాల్సిన ఎపిఐఐసి జోనల్ మేనేజర్ అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం పలు అనుమా నాలకు తావిస్తుంది. ఎపిఐఐసి ఇండ్రస్ట్రియల్ పార్క్స్ అలాట్ మెంట్ రెగ్యులేషన్-2015ప్రకారం జోనల్ ప్లాను రూపొందించడంతో పాటు కచ్చితంగా అమలు చేయాల్సి బాధ్యత జెడ్ఎంపై ఉంది. పెందుర్తి గుర్రంపాలెం ఐడిఎఅండ్ఎన్ లేఅవుట్‌లో కామన్ ఫెషిలిటీ సెంటర్ కోసం 7.53ఎకరాల్లో సబ్‌డివిజన్ ప్లాను రూపొందించి ప్లాట్లును అలాట్ చేశారు. అయితే ప్లాన్‌లో చూపిన కొండగెడ్డను ఆక్రమించి అడ్డంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని తొలగింపు వ్యవహారంలో జెడ్ఎం యతిరాజు తీరు పలు విమర్శలకు తావిస్తుంది. కొండగెడ్డనుంచి వచ్చే నీటి ప్రవాహం బిఆర్‌టిఎస్ రహదారిపై నిర్మించిన కల్వర్ట్ ద్వారా బయటకు వెళ్లాలి. కొండగెడ్డ వెడల్పు తగ్గించి అడ్డుగా నిర్మాణాలకు అనుమతివ్వడం ఇబ్బందులకు

మిగతా 7లో ▶

మైన్స్ మాయగాడి స్పీడుకు బ్రేక్



- సర్వేయరు మురళీకృష్ణ లీలను
- ఎప్పుడో బయటపెట్టిన లీడర్
- అధికారుల సాయంతో ఇన్నాళ్లూ రెచ్చిపోయాడు
- ఏసీబీకి చిక్కడంతో కటకటాలపాలయ్యాడు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : మైనింగ్ శాఖ సర్వేయరు డి. మురళికృష్ణ ఎంతటి అవినీతి పరుడనేది

మిగతా 7లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | ఆదివారం 25-2-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
9735 1/9-6/3

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
11137 11/2 - 11/8

GENERAL

LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్ళి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11334 10/2 - 13/3

WANTED

కావలెను
భాగ్య శ్రీ రామ్ జ్యూయలర్స్ ద్వారాక నగర్ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా, వైజాగ్ నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్ గర్ల్స్ కావలెను.
72869 41849
70755 40641
11357 23/2-02/3

ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో పార్ట్ /ఫుల్ టైం పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 10 వేలు నుండి బస్ పాస్+మొబైల్ బిల్
8142485443, 8919992357
11354 21/2-23/3

కావలెను
మా IBL బ్యాంకులో పనిచేయుటకు టెలీ కాలర్స్ / ఆఫీస్ అసిస్టెంట్స్ రిసెప్షనిస్ట్స్ (F) 22 సం. ల లోపు వారు అర్జెంటుగా కావలెను. మంచి జీతం ఇవ్వబడును.
77939 03320
11353 21/2 - 28/2

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసీ వారిది
ఎన్.ఏ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్ ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్. హోటల్‌లో రూ. 79/-లకే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2 - 11/8

ఇంటీరియర్
మీ యొక్క ఇల్లు/ఆఫీస్ అందముగా మీకు నచ్చిన డిజైన్‌లో Wall Papers కొరకై సంప్రదించండి.
50Sft With including Making Charge 2,500/-
89781 89450
11419 22/2 - 29/2

BUSINESS OFFER
ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి మెషనరీ లేకుండా ఆడ, మగవాళ్ళు పవర్‌గార్డ్స్ తయారు చేయండి. మెటీరియల్ మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నెలకు అధిక ఆదాయం.
99896 83543
11055 16/2 - 19/3

స్థలం అమ్మకం
విశాఖ జిల్లా అచ్యుతాపురం వద్ద అపార్ట్‌మెంట్‌లకు అనువైన ఒక ఎకరం స్థలం అమ్మకంనకు కలదు.
96665 30999
11351 19/2-26/2

కావలెను
మాదవధార ఉడా కోలనీ బియ్యం (రైస్) షాపులో కలాసీ/డోర్ డెలివరీ బోయ్స్ కావలెను
79892 62386
73968 81444
11356 23/2-02/3

WANTED
Freshers or 1 Year Experience Male/Female Nurses to Work in Hospitals
9394745566, 9396745566
11352 20/2-22/3

కావలెను
శ్వేతా ప్లాస్టిక్ షాపు నందు పనిచేయుటకు
లేడీ వర్కర్స్ జీతం : 5000/-
లేడీ టైలర్స్ జీతం : 6000/-
93931 08015
99495 70033
9594 20/2 - 27/2

వెంటనే కావలెను
సిరి లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు ఈ క్రింది స్టాఫ్ (స్త్రీలు) కావలెను.
- కుక్ (స్త్రీలు)
- అసిస్టెంట్ కుక్ (స్త్రీలు)

జీతంతో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం కలదు.
ద్వారకానగర్, విశాఖపట్నం
93934 54556
11059 16/2-3/3

WATER PURIFIER
మీ మినరల్ వాటర్ మీరే తయారు చేసుకోండి. మా ఆక్వా స్మార్ట్ వాటర్ ప్యూరిఫైర్‌తో EMI సౌకర్యం కలదు.
EMI నెలవారీ మినరల్ వాటర్ బిల్ మాత్రమే.
92464 47799
11351 17/2-25/2

మద్యపానం మానేయడం ఎలా?
బరువు పెరగడానికి / తగ్గడానికి
షుగర్, ఆస్తమా, గ్యాస్, జాయింట్ పెయిన్స్‌కు మందులు
- విశాఖపట్నం : హోటల్ దాక్షాయని, చావులమదుం జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్, ప్రతినెల 5,19 తేదీల్లో
- రాజమండ్రి : మెట్రో లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 3,17 తేదీల్లో
- కాకినాడ : శ్రీ రామప్ప లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 4,18 తేదీల్లో

ఆదివారం / పండగ శెలవులో కూడా మందులు అమ్మబడును
11039 18/2-25/2

Plots for Sale
భోగాపురం NH 16కు ఆనుకొని భీమిలికి ఐఎన్ఎస్ఐ కళింగకు 2.5 కి.మీ. దూరంలో వుడా ఎల్‌పీ నెంబరుతో ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. బ్యాంకు లోన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్
8790816762, 9581570806
9592 20/2-7/3

BUSINESS OFFER
MLM లీడర్స్‌కు ఆహ్వానం కేవలం రూ.1200/-లతో గోవా యాత్ర మరియు ప్రతి రోజూ రూ.3000/- ఆదాయం సంపాదించుకునే అవకాశం.
www.infitourism.com
85005 09034, 77992 19789
11065 22/2 - 09/3

WATED
FANS, COOLERS, MIXI, MICROOVEN, Repairs చేయుటకు Experienced Field Technicians కావలెను. Two Wheeler Compulsary. Salary up to 12,000/- ఏదైనా ITI చేసినవారు Helpers కావలెను. Gajuwaka & Madhurawada Area వారు కావలెను. Salary up to 8000/-
92926 50065
85002 63672

గార్డ్స్ కావలెను
ఓల్డ్‌గాజువాక, న్యూ గాజువాక, కూర్మన్నపాలెం సీతమ్మధార, ద్వారకానగర్ హెచ్.బి కోలనీ, పెదగంట్యాడ శ్రీకాకుళం, ఏలేశ్వరం ఏరియాలలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గంటల డ్యూటీ, మరియు లేడి సెక్యూరిటి కావలెను.
9441283936, 8522095122
9596 21/2 - 28/2

WANTED
XEROX OPERATOR
D.T.P. OPERATOR
Shop No.39, RTC Complex, Vizag
97007 16180
79935 00680
11063 19/2-26/2

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11136 11/2 - 12/3

To-let
జనావాసం అధికంగా ఉన్న ఇసుకతోటలో 3 షాపులు అద్దెకు ఇవ్వబడును.
97034 62100
99851 02969
9595 20/2 - 27/2

కావలెను
ప్రముఖ హోటల్ పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల
- క్యాషియర్
- వెయిటర్స్

కావలెను.
దొండపర్తి జంక్షన్ విశాఖపట్నం.
95532 26222
9591 19/2-26/2

కావలెను
మలేషియా స్టీల్ మిల్ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన 20 నుండి 40 సం॥ వయస్సు మధ్యగల పాస్‌పోర్ట్ కలిగి ఉన్నవారు సంప్రదించగలరు.
93978 22550
11417 20/2-27/2

కావలెను
విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో త్వరలో ప్రారంభం కానున్న మల్టీ క్యుజిన్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం గల సౌత్ ఇండియన్ మాస్టర్లు, వెయిటర్స్ కట్టర్స్ కావలెను
92466 69992
11355 23/2-02/3

ఆర్యవైశ్య యువజన సంఘం
వధూ వరుల పరిచయ మహా వేదిక
తేది : 1-4-2018 ఆదివారం
వేదిక : కళాభారతి ఎ.సి ఆడిటోరియం
మద్దిలపాలెం, విశాఖపట్నం
వివరాలకు సంప్రదించండి :
92468 00766
93931 02766
92475 87818
94401 02899
11064 20/2-7/3

బ్యాంక్ గోల్డ్ లోన్స్
- అకౌంట్ అవసరం లేదు
- అత్యధిక గ్రాము రేటు, అతి తక్కువ వడ్డీ.
- మీ బంగారు ఆభరణాలను ఇతర సంస్థల నుండి ఉచితంగా బదిలి చేయబడును

97041 91234
11057 15/2-2/3

స్థలం అమ్మకం
అనకాపల్లి శంకర థియేటర్ దరి, కృష్ణసాయి మందిర్‌కి సమీపంలో 30 అడుగుల వెడల్పు రోడ్డు ఉన్న 205 చ.గ.ల నాలా కట్టిన ఇంటి స్థలం అమ్మకమునకు కలదు.
92475 75144
93984 19288
11417 18/2-25/2

WALK IN INTERVIEW
G.E.T. TRAINEES- 30 Posts (M/F) Engineers: (PG/ Degree/ Diploma) Mechanical, Civil, Electrical, Instrumentation, Chemical for Freshers & Exp.
MANAGEMENT TRAINEES / EXECUTIVE ENGINEERS - 20 Posts (M/F) (M.Sc / B.Sc / Diploma) Organic Chemistry, In Organic / Bio- Technology/ Bio- Chemistry for Q.C / Q.A/ R&D / Production & Maintence Divisions
TECHNICIANS/ HELPERS/ ASSISTANTS/ DTP/ MECHINIST/ COMPUTER OPRATORS- 15 Posts (M) (For ITI / Diploma) for Welders, Fitters, Boilor Operators, Mechinest, Turnors
SUPERVISORS / INSPECTORS/ LAB CHEMISTS, STORE ASST. - 10 Posts (M) Above Relevent Field with experience 2 years & above
RECEPTIONIST / FRONT OFFICE EXECUTIVES / OFFICE ASSTS / TELE CALLER / FASHION DESIGNERS/ BEAUTICIANS/ COUNCELLLORS - 15 Posts (F) For Freshers/ Experience 1 year in same field
ACCOUNTS & FINANCE OFFICERS / ASSISTS/ MARKETING EXECUTIVES - 15 Posts (M) M.Com / B.Com (Freshers or Exp.in same field)
PERSONAL / ADMINISTRATIVE MANAGER/ OFFICERS / H.R. EXECUTIVES - 8 Posts (M)
LAISION / UTILITY/ LOGISTIC/ WELFARE / INTERIOR DESIGNER / INDUSTRIAL RELATION / P.R.O.S/ PLACEMENTS/ OFFICERS - 10 Posts (M) (MBA / P.G. DIPM/ IRPM/ HRM / DPM or in relavent field. Freshers of Experinced) for Manager/ Officers/ Assistants/ Executive Posts.
CITY JOBS & PLACEMENT
Upstair DTDC Courier, Top Floor, NAD-X Road Jn., VSP-9
Ph: 0891- 2750216
9593 21/02 - 27/02

టైలర్స్ కావలెను
నైటీస్ కుట్టుటకు అనుభవం గల టైలర్స్ మర్రిపాలెం ఏరియా, పిఎఫ్ ఆఫీస్ దగ్గరలో పనిచేయుటకు కావలెను.
89789 18337

కావలెను
మురళీనగర్ బేకరీలో పనిచేయుటకు అనుభవం గల సేల్స్ గర్ల్స్ సేల్స్ బోయ్స్ కావలెను.
91773 99985
11422 23/2-02/3

WALK-IN-INTERVIEW
A Fast Growing Organisation, Working A.P&Telangana. Open New Branches @Dwarakanagar, Madhurawada, Nad, Gajuwaka, Pendurthi. First Time in Vizag
1. AGM'S M/F-10 Posts
2. Probhitionary Officers M/F-10 Posts
3. Front Office Executives (F) -2 Posts

Interviewes On 25th on Wards
97010 24290
9598 23/2-02/3

హోమియో
చర్మ, కీళ్ళు, గ్యాస్ట్రిక్, షుగర్, బిపి, ఉలిపిర్లు, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్థమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

ఉడా ప్లాట్స్ ఫర్ సేల్
విజయనగరం కలెక్టరేట్ ఆఫీస్ అతి దగ్గరలో ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరలకే అమ్మకంనకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్‌లోన్ సదుపాయం కలవు. విజయనగరం న్యూ బైపాస్ కి దగ్గరలో ప్రముఖ యూనివర్సిటీ ఆనుకుని ఉన్న లే అవుట్ లో 100 గజాలు ఇళ్ళ స్థలం కేవలం 2,80,000/- లకే (ఫిక్స్‌డ్ రేట్) స్పాట్ రిజిస్ట్రేషన్
9494518797,8501093538
9597 23/2-02/3

BUSINESS OFFER
"Extra Income Opportunity" With One -Time Shopping
REKHA
88853 23555
89198 32092
11420 22/2 - 29/2

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11410 14/2- 1/3

RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING
11060 17/2-24/2

లెక్చరర్ల శిక్షణా సంస్థ
ఐఐటిజెఇఇ-అడ్వాన్స్ /మెయిన్స్ & నీట్ లెక్చరర్లకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ & జువాలజీ లందు కంటెంట్ శిక్షణ + స్పోకెన్ ఇంగ్లీష్ + స్పోకెన్ హిందీ + స్పీడ్ మ్యాథ్స్‌లందు 75 రోజులు, 700 గంటలు ప్యాకేజీ ట్రైనింగ్ (హైదరాబాద్) బలరాం
94402 79283
98855 26890
11058 16/2-3/3

EDUCATION

NEW BATCH
RRB, GROUP-D, LOCO PILOT ARMY, NAVY, AIRFORCE
Excellent Coaching
Experienced Faculty
HARI COLLEGE
PML Complex 3rd Floor
NAD Jn. VIZAG-27
98483 17625
90000 90431
0891- 2571674
Hostel available
11346 17/2-18/3

ViVO healthcare
SKILLING INDIA TO SAVE LIVES
ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
100% స్కాలర్‌షిప్ మైనార్టీ యువతకు
కోర్సుల వివరాలు :
ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్
డయాలసిస్ టెక్నీషియన్
ఫ్లెబోటోమి టెక్నీషియన్
డెంటల్ అసిస్టెంట్
జనరల్ డ్యూటీ అసిస్టెంట్
Call : 90150 46000
ద్వారకానగర్, విశాఖపట్నం
11054 10/2 - 26/2

ముచ్చటగా మొదలైన మూడవ సీఐఐ సదస్సు

(మొదటిపేజీ తరువాయి)

1.30గంటలకు కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ డైరెక్టర్ చంద్రజిత్ బెనర్జీ అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కేంద్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి రమేష్ అభిషేక్, సహాయక కార్యదర్శి అనీల్ అగర్వాల్, కేంద్ర మంత్రి సురేష్ ప్రభు, రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్ రెడ్డి ముఖ్య ప్రసంగం చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు 20దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడం వలన కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం ఇచ్చే రాయితీలు,అనువైన వసతుల గురించి సదస్సులో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్య మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు, మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు, ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వరరావు, శాసనమండలి సభ్యులు ఎంవిఎస్ మూర్తి, పప్పల చలపతిరావు, జెడ్పీ ఛైర్ పర్సన్ లాలం భవానీ, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, వాసుపల్లి గణేష్ బాబు, బండారు సత్యనారాయణ మూర్తి, పిజివిఆర్ నాయుడు, పల్లా శ్రీనివాస్, వంగలపూడి అనిత, జిల్లా కలెక్టరు ప్రవీణ్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా.జి.సృజన తదితరులు పాల్గొన్నారు.

పరకాల ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు..
పెట్టుబడులకు, పారిశ్రామిక రంగానికి స్వర్గధామం మన ఆంధ్ర ప్రదేశ్. మొదటి సదస్సులో 2లక్షల కోట్లు పెట్టుబడులు వస్తే, రెండో సదస్సులో 10లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి.దీన్ని బట్టి మన వృద్ధి రేటు అర్ధమవుతోంది. తొలిరోజున ఇప్పటికే ఆటోమోటివ్ రంగంలో 49, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాలకు సంబంధించి 140 కలిపి మొత్తం 189ఒప్పందాలు జరిగాయంటే మన ముఖ్యమంత్రి చంద్రబాబు కృషికి అద్దం పడుతోంది. పారిశ్రామిక వేత్తలకు కేవలం 21రోజుల్లో ఏకగవాక్ష పద్దతిలో పూర్తిస్థాయి అనుమతులు కల్పిస్తున్నాం. విద్యుత్,నీరు,రవాణా వంటి మౌలిక సదుపాయాలు ఏపీలో అధికంగా ఉన్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్,ఆటోమోటివ్, ఐటీ,ఎనర్జీ, ఫినటిక్ రంగాలు మన రాష్ట్రంలో ముందంజలో ఉన్నాయి. మూడు రోజుల సదస్సు పూర్తయ్యే సరికి అనుకున్న లక్ష్యం ప్రకారం పెట్టుబడులు సమకూరుతాయి.

అమరనాథ్‌రెడ్డి, రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి...
పారిశ్రామిక వేత్తల అభివృద్ధే ఏపీ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. 24గంటల విద్యుత్ అందిస్తూ సింగిల్ విండో పద్దతిలో అనుమతులు ఇస్తాం. 2020కల్లా ఆటోమోటివ్ రంగంలో 2లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. గడిచిన మూబు సంవత్సరాల్లో 3.7బిలియన్ డాలర్లు ఆటోమోటివ్ రంగంలో పెట్టుబడులుగా వచ్చాయి. కియో,హీరో,అమర్‌రాజా మోటార్స్, ఇసూజీ, అశోక్ లే లాండ్ వంటి ప్రముఖ కంపెనీలు ఇప్పటికే మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాయి.చిత్తూరులో ఆటోమోటివ్ పరిశ్రమలు ఎక్కువగా వస్తాయి. అనంతపురం నుంచి నెల్లూరు వరకు పరిశ్రమలు స్థాపించి ఇండస్ట్రియల్ కారిడార్‌గా తీర్చిదిద్దుతాం.

భాగస్వామ్య వేదిక వద్ద కియా మోటార్స్ ప్రత్యేక ప్రదర్శన నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం ప్లాంటులో ఉత్పత్తి చేయనున్న కార్ల మోడళ్లను ప్రదర్శనకు పెట్టింది. కొరియాలో అత్యంత ఖరీదైన స్పోర్ట్స్ కారు స్టింగర్‌తో పాటు ఎలక్ట్రిక్ కారు, హైబ్రీడ్ కార్లను బాగస్వామ్య సదస్సు ప్రాంగణంలో ఉంచింది. 60 దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరవుతున్న భాగస్వామ్య సదస్సు వద్ద ఈ కార్ల ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంటోంది. ఈ సదస్సును మధ్యాహ్నం 3 గంటలకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి సురేశ్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.



బీదోళ్ల ఇంటిపై పచ్చకావరం

(మొదటిపేజీ తరువాయి)

ఇంటిని వశపరచుకుని ఆమెను వేధిస్తున్నాడు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. జీవీఎంసీ 16వ వార్డు న్యూ రేసవానిపాలెం గ్రామానికి చెందిన లింగాల రమణమ్మ సొంత ఇంటి కోసం ప్రభుత్వానికి అర్జీ పెట్టుకుంది. ఆమె అర్హతలను పరిశీలించిన అనంతరం తలారివానిపాలెంలో నిర్మించిన జెఆర్ఎన్ఎన్‌యూఆర్ఎం గృహ సముదాయంలోని బ్లాకు నెంబరు 21లో ఫ్లాట్ నెంబరు ఎఫ్-1ను ఆమెకు మంజూరు చేశారు. దీనికి గాను ఆమె పద్దతి ప్రకారం ధృవపత్రాలు చెల్లించడంతో పాటుగా బయోమెట్రిక్ పద్దతిలో కూడా రుజువు చేసుకుంది. అనంతరం ఆమెకు ఇంటిని మంజూరు చేస్తున్నట్టుగా అధికారులు ధృవపత్రాలు కూడా అందజేశారు. అలాగే జీవీఎంసీ జెఎన్ఎన్‌యూఆర్ఎం అకౌంట్ నెంబరుతో 20,300 రూపాయల నగదును కూడా ఆమె డీడీ రూపంలో జమ చేసింది. కాకపోతే ఇంట్లో దిగడం కాస్త ఆలస్యం చేసింది. ఇంతలో ఆ ఫ్లాట్ ఖాళీగా ఉన్న విషయాన్ని గమనించిన 28వ వార్డు టడీపీ అధ్యక్షుడు బంటుపల్లి సూర్యనారాయణ బుద్ధి వక్రమార్గం పట్టింది. ఆ ఇంటిని అమ్ముకుని సొమ్ము చేసుకోవాలనుకున్నాడు. అతని దురాశకు తగ్గట్టుగానే ఒక దురదృష్ట వంతురాలు అతని కంట పడింది. కరణం సత్తమ్మ అనే మహిళ కూడా ఎప్పటి నుంచో సొంత గూడు కోసం ఎదురు చూస్తోంది. ఆమె ఇంటి కోసం సూర్యానారాయణను ఆశ్రయించడంతో దొరికిందే అదునుగా ఆ ఇంటిని బేరం పెట్టేశాడు. ప్రభుత్వం నుంచి కొనుగోలు చేస్తే విడతల వారిగా ఆ ఇంటికి సుమారు 80 వేలు వరకు చెల్లించాలి. కానీ ఈ సూర్యనారాయణ ఒకే విడతలో సత్తమ్మ దగ్గర నుంచి మొత్తం డబ్బు తీసుకున్నాడు. ఏం మాయ చేశాడో గానీ సత్తమ్మ పేరుతో బ్యాంకు డీడీ, ఐరిష్ వెరిఫికేషన్ సర్టిఫికెట్, ఇంటి మంజూరు ధృవపత్రాల నకిలీలను తయారు చేయించాడు. తీరా సత్తమ్మ ఆ ఇంట్లో దిగాక అసలు ఓనరు రంగంలోకి దిగింది. ఇటీవలే ఆ విషయం తెలుసుకున్న రమణమ్మ ప్రభుత్వం ఇల్లు తనకు మంజూరు చేసినట్టుగా ఉన్న ధృవ పత్రాలను చూపించి ఆమెను బయటకు పంపింది. దాంతో మోసపోయిన సత్తమ్మ సుర్యానారాయణను నిలదీసినా ప్రయోజనం లేకపోయింది. తనకిచ్చిన డబ్బును అధికారులకు ఇచ్చేశానని ఇంక తానేమీ చేయలేనని మొండికేసి చెప్పడంతో ఆమెకు ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. మోసపోయిన మహిళ నిరక్షరాస్యురాలు కావడమే సూర్యనారాయణ పాలిట వరంగా మారింది. అతడు ఏ స్థాయిలో మోసానికి పాల్పడ్డాడంటే ప్లాటు ఇస్తున్నట్టు జారీ చేసిన మంజూరు పత్రంపై కనీసం అది జారీ చేసిన తేదీ కూడా లేదు. రమణమ్మకు మాత్రం 2012 జులై 2వ తేదీన మంజూరు చేసినట్టుగా ఆధారం కనిపిస్తోంది. ఇకపోతే బ్లాక్ నెంబరు, ఫ్లాట్ నెంబరు సమానంగా ఉంచిన సుర్యనారాయణ, ఐరిస్, బెనిఫీషియరీ లోకేషన్ నంబర్లను మాత్రం మార్చేశాడు. అంతెందుకు ఏకంగా జీవీఎంసీ కమిషనర్ సంతకాన్నే ఫోర్జరీ చేసేశాడు. ఇలా బీదోడి ఇంటిని అమ్ముకున్న సుర్యానారాయణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ముఖ్యమంత్రే దిక్కా ...
సూర్యనారాయణ ఆగడాల నుంచి బయట పడడానికి తమకు ముఖ్యమంత్రి తప్ప మరెవరూ దిక్కులేరని బాధితులు చెబుతున్నారు. స్థానికంగా ఉన్న టీడీపీ నాయకులు గాని, పోలీసులు గాని అతనిపై చర్యలు తీసుకోలేకపోతున్నారని ఆరోపిస్తున్నారు. అధికాఉర పార్టీ బలంతో అతడు తమ ఇళ్లను లాక్కుంటుంటే పోలీసులు, నాయకులు వత్తాసు పలకడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.అందుకే ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మంత్రి చినరాజప్ప, ఐటీ మంత్రి నారాలోకేశ్‌కు ఫిర్యాదు చేస్తామని బాధితులు చెబుతున్నారు.

TODAY CLASSFIEDS

20-3-18 : శ్రీలంక
6 రోజులు టిక్కెట్టు : రూ.38,500
28-3-18 : ముక్తినాథ్
10 రోజులు . టిక్కెట్టు : రూ.23,500
18-5-18 : 1st Batch
01-6-18 : 2nd Batch
18-6-18 : 3rd Batch
బదరీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రి, అమృతసర్, ఢిల్లీ.
టిక్కెట్టు : రూ.18,500
2-5-18 : 4 జ్యోతిర్లింగాలు
సోమనాథ్, నాగేశ్వరం, మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, రెండు ద్వారకలు : హరిద్వార్, ఋషికేష్
12 రోజులు : టిక్కెట్టు రూ.14,500
మా తదుపరి యాత్రలు అమర్‌నాథ్, సింగపూర్, మలేషియా
ఏ యాత్రకైనా మమ్మలను సంప్రదించండి
కొణతాల నూకేశ్వరరావు
అయ్యప్ప టూర్స్ & ట్రావెల్స్
93931 29281
98480 11028
11068 24/2-03/3

కావలెను
ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో జాబ్ చేయుటకు అనుభవం గల టెలీకాలర్స్ (F) కావలెను.
జీతం : 7000/- 10,000/- వరకు.
88867 35278
95739 74621
9599 24/2-03/3

WANTED
- PERSONAL ASSISTANT
- CASHIER
- PHOTO GRAPHER
- DESIGNER
- OFFICE ASSISTANT

93942 93547
11067 24/2-03/3

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజులలో లోను ఇవ్వబడును
SVL HOME LOANS
8886155155
11358 24/2-03/3

మార్చి 9న జీవీఎంసీ మార్కెట్ల వేలంపాట

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మహా విశాఖనగర పాలక సంస్థ పరిధిలో ఉన్న మార్కెట్లకు, దుకాణాలకు మార్చి 9వ తేదీన వేలంపాట వేస్తున్నట్లు డిప్యూటీ రెవిన్యూ కమిషనర్ సోమన్నారాయణ తెలిపారు. ఆరు జోన్లతో పాటు అనకాపల్లి, భీమిలిలో ఉన్న మార్కెట్‌లు, దుకాణాలు, కల్యాణ మండపాలు కేటాయింపులకు సంబంధించి ఈ వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు.

తూర్పులో వైసీపీలో పలువురు చేరిక



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నగరంలో మద్దిలపాలెం తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు వైఎస్ఆర్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ జగనన్న ప్రభంజనం ప్రారంభమైందని త్వరలో సీఎంగా చూడబోతున్నామన్నారు. టీడీపీ ప్రభుత్వం మ్యాన్‌ఫెస్టోలో హామీలు నెరవేర్చ డంలో విఫలమైందని ప్రజలు తగిన బుద్ధి చెప్పేరోజులు వచ్చాయన్నారు. ప్రతి ఒక్కరు ఒక సైనికులు వలె పార్టీని ప్రజలలోకి తీసుకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్వర్ణలత, విజయకల్యాణ్, చక్రవర్తి, నీలిమ, కాంతారావు, సత్యన్నారాయణ రాజు, మహేష్, వెంకటేష్, కండువా లు వేశారు. కార్యక్రమంలో నడింపల్లి కృష్ణంరాజు, మొల్లి అప్పారావు, అప్పారి గిరిబాబు, ఉమామహేశ్వరరావు, వెంకటలక్ష్మీ, పాల్గొన్నారు. అజాం ఆలీ, శ్రీధర్, రవి, కమల్ పాల్గొన్నారు.

25న వీరమాచినేని డైట్‌పై వర్కుషాప్



సమావేశంలో మాట్లాడుతున్న వీరమాచనేని

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఆంధ్రా, తెలంగాణ తెలుగురాష్ట్రాలను ఆర్యోగ ప్రదేశ్‌లుగా మార్చడమే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తున్నానని వీరమాచినేని రామకృష్ణరావు తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పైడి కృష్ణ ప్రసాద్ సౌజన్యంతో విశాఖలో వర్క్‌షాప్ నిర్వహించాలని కోరడం జరిగిందని ఈ మేరకు ఈ నెల 25వ తేదీన ఆదివారం సాయంత్రం 4గంటల నుండి ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్‌లో వర్కుషాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. తన డైట్ పాటిస్తున్న వారి సందేహాలు, కొత్తగా ప్రారంభించాలనుకున్నవారు అందరు కూడా హాజరై సందేహాలను నివృత్తి చేసుకోగలరని కోరారు. పైడా సంస్థల అధినేత పైడాకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వీరమాచినేని డైట్ ద్వారా శాశ్వతంగా షుగర్, బీపీల నుండి వైదొలగవడమే కాకుంగా అధిక బరువు తగ్గి ఆరోగ్యవంతులుగా అవోచ్చునని తన స్నేహితులు, యూట్యూబ్‌ల ద్వారా తెలుసుకుని ఆ డైట్‌ను 25రోజులుగా వాడి 8కేజీలు తగ్గానన్నారు. పైగా షుగర్, బీపీ కూడా కంట్రోల్ అయ్యాయని, షుగర్ ట్యాబెలెట్స్ పూర్తిగా మానివేసానని అన్నారు. పూర్తి ఉత్సహంగా ఆరోగ్యంగా వున్నానని చెప్పారు. తన లాగే విశాఖ ప్రజలను పీడిస్తున్న అనారోగ్యవ్యాధుల నుండి వీరమాచినేని డైట్‌ను ద్వారా ఆరోగ్యంగా వుండాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ఇక్కడ చేయాలని ఆయనను కోరడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో కె. శాంబశివరావు, పి. వెంకట్రావ్, టి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

దాతలు సాయం చేయాలి

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: కిడ్నీ వ్యాధితో భాదపడుతూ వైద్యంఖర్చులకు దాతలు ఎవరైనా సాయం చేసి తనని బతికించమని కిడ్నీవ్యాధిగ్రస్థుడు గంట సింహాచలం కోరారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి చనిపోవడంతో తల్లి, తమ్ముడిని తానే ప్రవేట్ సంస్థలో పనిచేసుకుంటూ చూసుకునేవాడినని



వెల్లడించారు. అయితే ఈ వ్యాధి వచ్చినప్పటి నుండి రెండు కిడ్నీలు పూర్తిగా పాడైపోయి, డయోలిసిస్ చేయించుకుంటున్నాని, ఇప్పుడు తన ఉద్యోగం కూడా చేయలేని పరిస్థితిలో తన కుటుంబం బతకడానికి కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన తమ్ముడు 10వ తరగతి చదువుకూడా మాని తినడానికి ఖర్చులుకి, వైద్యంకు రావాలని చదువుమాని కూలిపని చేసుకుంటున్నాడని కన్నీరుమున్నీరుగా విలపించాడు. తనకు బతకాలని వుందని, తన కుటుంబాన్ని కాపాడుకోవాలని ఆవేదన వ్యక్తం చేశాడు. దాతలు ముందుకు వచ్చి తనకు సహాయం చేయలనుకునేవారు ఎస్‌బీఐ నెంబర్ 20327357065 లేదా తన ఫోన్‌నెంబరు 9573595271 సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో బాధిత సోదరుడు, బందువుడు ఎం. బీమయ్య పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సంఘీభావంగా ఏసిఐటీయూ ర్యాలీ

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐఈయూసీ జిల్లా అధ్యక్షుడు పడాల రమణ డిమాండ్ చేశారు. శనివారం డాబాగార్డెన్స్ ఎల్ఐసీ బిల్డింగ్ దరివున్న అంబేద్కర్ విగ్రహం నుండి జీవీఎంసీ దరి చేస్తున్న రిలేనిరహార దీక్ష వరకు ర్యాలీ నిర్వహించారు. ఐదోవవరోజు జరిగిన విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల రిలేనిరహార దీక్షకు ఏఐటీయూసీ మద్దతుగా ఈ ర్యాలీ



నినాదాలు చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

నిర్వహిచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ క్రమబద్ధీకరించడం లేదా విలీనం చేయాలన్నారు. ఉద్యోగ కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వంపై వుందని వెల్లడించారు. ప్రతి నెల 1వ తేదీన బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లించాలన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికు లుకు పీస్‌రేట్ విధానాన్ని రద్దు చేయాలని, థర్డ్ పార్టీ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐదోవరోజు దీక్షలో ఏఐటీయూసీ నాయకులు ఎం. మన్మథరావు, ఎస్‌కె. రెహ్మాన్, వామనమూర్తి, సిఐటీయూ నగర అధ్యక్షుడు ఆర్కేఎస్వీకుమార్, బి. జగన్, విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు పరుశురాం, కేదారిశ్వరీ, శారధ, అచ్చెంనాయుడు, జగదీష్, చంద్రశేఖర్,వాసు తదితరులు పాల్గొన్నారు.

25న స్ఫూర్తి హోమియో వైద్య శిబిరం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: గత పదేళ్లుగా హెూమియో వైద్య సేవలందిస్తున్న స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గతం మాదిరిగానే ఈ నెల 25న కూడా ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు కార్యనిర్వాహక ధర్మకర్త నీలి జగదీశ్ తెలిపారు. పెందుర్తి దగ్గర సరిపల్లి గ్రామంలో స్ఫూర్తి సేవా సదన్ భవనంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ శిబిరం నడుస్తుందన్నారు. ప్రముఖ హెూమియో వైద్యులు డాక్టర్ బి.వి.భాస్కర్ రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తారని చెప్పారు. ప్రతి నెల ఆఖరి ఆదివారం క్రమం తప్పకుండా ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. నగర ప్రజలంతా ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

13వ వార్డులో సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: జీవిఎంసీ జోన్ 2 పరిధి 13 వార్డు బీటీఆర్ కాలనీలో సామాజిక భవన నిర్మాణానికి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 20 లక్షలు వ్యయంతో కూడిన ఈ నిర్మాణం ఇక్కడ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. 2012లో కూడా శంకుస్థాపన చేసి



శిలాఫలకం ఏర్పాటు చేశారు కాని అది అలాగే వుండిపోయింది. ఇక్కడ కమ్యూనిటీ హాల్ కావాలని స్థానికలు కోరడం జరిగిందని, ఈ మేరకు సామాజిక భవనం ఏర్పాటుకు కృషి చేసి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంకా ఏ సమస్య వున్నా ప్రభుత్వం ముందుకు వచ్చి చేయడానికి సిద్ధంగా వుందని తెలిపారు.

అట్టహాసంగా కాపునాడు సామాజిక భవనం శంకుస్థాపన

త్వరలో ఉత్తరాంధ్ర లోనే రూ .10కోట్ల వ్యయంతో భవన నిర్మాణం ఏర్పాటు - గంటా శ్రీనివాసరావు



ఎన్.ఏ.డి,న్యూస్ లీడర్: నేవల్ డాక్ యార్డ్ కాపునాడు వెల్ఫేర్ అసోసియేషన్ సామాజిక భవనంను శంకుస్థాపన(భూమి పూజ) కార్యక్రమం స్థానిక జీవీఎంసీ 67 వార్డు కాకాణినగర్‌లో శనివారం జరిగింది. నేవల్ డాక్ యార్డ్ కాపునాడు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమా నికి వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షుడు మరియు రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అధ్యక్షతలో జరిగిన ఈ కార్యక్రములో పలు వురు ప్రముఖులు కాపునాడు నాయకులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మానవుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు శంకుస్థాపనను ప్రారంభిం చారు. నేవల్ డాక్ యార్డు ఉద్యోగులందరూ తమ విధి నిర్వహణ కార్య క్రమాలు చేసుకొం టూ ఒక సమిష్టి వేదికపై నిలిచి ఒక కాపునాడు భవన మును నిర్మించుకోవడం ఆనందదా యకమని పేర్కొ న్నారు. కాపులను అన్ని రంగాల్లోనూ రాణించేందుకు మావంతు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు కాపులను బిసిల్లో చేర్చేందుకు సుముఖత వ్యక్తం చేశారని త్వరలోనే ఆ అంశాన్ని పరిగణనలో తీసుకుని పార్ల మెంట్ బిల్ ఆమోదం పొందుటకు చర్యలు చేపడతామని ఈ సందర్భంగా పేర్కొ న్నారు. గత ఎలక్షన్లలో టిడిపి అధికారములోకి రావడానికి కాపులు ఎంతగానో సహకరిం చారని ఈ సందర్భంగా గుర్తు చేస్తారు. కాపులను బిసిల్లో చేర్చిటకు హామీ మేరకు 5 శాతం రిజర్వేషన్ శాతం ఇవ్వాలని ఇప్పటికే కాపు సంఘాలు కోరారు అని తెలిపారు. జనాభా ప్రాతిపదికన ఇవ్వాలని, గవర్నర్ ఆమోదం తర్వాత రాష్ట్రపతి ఆమోదం పొందేలా చూడాలని ఇటీవల ప్రభుత్వాన్ని కోరినట్టు పేర్కొ న్నారు. రిజర్వేషన్ ఫలాలు రాష్ట్రంలో అమలైన వెంటనే కేంద్రంలోని బీసీ కమిషన్‌కు పంపి, కేంద్ర సర్వీసుల్లో కూడా రిజర్వేషన్లు అమ లయ్యే విధంగా చూస్తామని, పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదంతో 9వ షెడ్యూల్‌లో చేర్చు విధముగా ఇప్పటికే పలువురు మేధావులు సలహాలిస్తు న్నారని, ఈ దిశగా అడుగులు వేసి న్యాయం చేయుటకు కృషి చేస్తామన్నారు. త్వరలో ఉత్తరాంధ్ర లోనే రూ. 10కోట్ల వ్యయంతో కాపులకు ఒక భవన నిర్మాణం (కల్యాణమం డపం), హాస్టల్, వసతి సౌకర్యం ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రములో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు , పశ్చిమ నియోజకవర్గం సభ్యుడు పి.గణబాబు , యలమంచిలి శాసన సభ్యుడు పంచకర్ల రమేష్ బాబు కోరాడ రాజబాబు , 42 వార్డు మాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ , 67 వార్డ్ బీజేపీ అధ్యక్షుడు వలి రెడ్డి శ్రీనివాసరావు , వార్డు టీడీపీ అధ్యక్షుడు నమ్మి శ్రీను , పిళ్ళా రామ్ ప్రసాద్ , బోగాది స్వామి నాయుడు , కాలనీ అధ్యక్షుడు జగన్మోహన్రావు మరియు విశాఖ కాపు రాజకీయ ప్రముఖులు కాపు నాయకులు కాపు అధికారులు కాపు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నరు .

ప్రతిష్టాత్మకంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్

ఆంధ్రాయూనివర్శిటీ, న్యూస్‌లీడర్: దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక పరీక్ష యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అని క్విజ్ ఎక్సపర్ట్ తంగా శ్రీనవాసరావు అన్నారు. ఈ కమీషన్ ప్రతియేటా పరిక్ష నిర్వహిస్తుందని అందులో విజయం సాధిస్తే అత్యున్నత ఉద్యోగాలు వస్తాయన్నారు. ఏటా లక్షలాదిమంది అభ్యర్థులు పోటిపడే పరిక్ష కోసం నేడు కెన్ ఫౌండేషన్ అధ్వర్యంలో ఎనలాగ్ స్టడి సర్కిల్ వారు సంయుక్తంగా వైజాగ్ క్విజ్ ఛాంప్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ పరిక్షకు మొత్తం 134 టీములు పాల్గొనగా ఒక్కో టీమునలకు ముగ్గురు సభ్యులుగా చేర్చినట్లు కెన్ ఫౌండేషన్ సోసైటి నిర్వాహకులు సంతోష్ తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు నండి 28సంవత్సరాల వయస్సు కల యువతీ, యువకులు పాల్గొనారు. విశాఖలోని ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థలలో చదివే విద్యార్థులకు ఉచితముగా ప్రవేశము కల్పించామన్నారు. మిగతా వారికి 300 రిజిస్టేషన్ ఫీజుగా ప్రకటించామన్నారు. వివిధ సర్వీసుల్లో ఉద్యోగాల కోసం యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ నోటిఫికేషన్ కు ఎలా తయారవ్వాలనేది స్టడి సెంటర్ ల ద్యారా తర్ఫీదు పోందవచ్చున్నారు. ఎనాలాగ్ స్టడి సెంటర్ నిర్వహకులు విన్నకోట శ్రీకాంత్ అద్యర్యంలో ఏంతో మంది ఉన్నత ఉద్యోగాలు సాధించినవారున్నారు. వర్తమాన సంఘటనలై మంచి పట్టు సాధించడం,ఆప్షన్ సబ్జెకు ఎంపిక వంటివి కీలకమైన అంశాలన్నారు. వైజాగ్ క్విజ్ ఛాంప్ టాలెంట్ టెస్ట్ పోటిలలో విజేతలకు నగదు నజరాన ప్రకటించనున్నట్లు కెన్ ఫౌండేషన్ నిర్వాహకులు సంతోష్ అన్నారు. మొదటి విజేతకు 30,000 నుంచి 5,000 నగదు బహుమతుల కార్యక్రమం సాయంత్రం చేపట్టనున్నట్లు తెలిపారు.

పెట్టుబడుల సదస్సు పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

ప్రజా సంఘాల ఆరోపణ

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: పెట్టుబడుల సదస్సుల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని ప్రజా సంఘాలు ఆరోపించాయి. శనివారం ఉదయం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలువురు వక్తలు ప్రభుత్వ తీరు పై విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజలను నట్టేట ముంచుతు న్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అధికారి ఇఏఎస్ శర్మ మాట్లాడుతూ కారుచౌకగా ప్రభుత్వ భూములను వ్యాపారస్తులకు కట్టబెడితున్నారని దుయ్యబట్టారు. పెట్టుబడుల సదస్సుల ద్వారా వచ్చే లాభం కంటే ఈ సదస్సుల ఏర్పాట్లకు అయ్యే ఖర్చే ఎక్కువగా ఉందని అన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా తెలుగు దేశం ప్రభుత్వం ఏక పక్ష నిర్ణయాలు తీసుకుని ఇష్టానుసారం వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ భూములను కూడా లాగేసుకుని ఆహార భద్రత ను పాటించడం లేదన్నారు. పంట భూములు లేక పోతే ఖచ్చితంగా ఆహార కొరత ఏర్పడుతుందని చెప్పారు. దీని పై ఇప్పటి కే తాము రాష్ట్రపతికి విన్నవించడం జరిగిందని పేర్కొన్నారు. నిరుపేదలు వుండే భూములను సైతం లాగేసు కుం టున్నారని ఆరోపించారు. ల్యాండ్ ఫ్యూలింగ్ పేరుతో బలవంతంగా భూము లను లాక్కుంటున్నారని అన్నారు. ఇక విశాఖలో అయితే రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న సేవా నగర్ లోని వంద మంది కుటుంబాలను బలవంతంగా కొమ్మాదికి తరలించారని తెలిపారు. కేవలం అక్కడ స్విమ్మింగ్ పూల్ నిర్మాణం కోసం వీరందరినీ తరలించడం అన్యాయన్నారు. సరైన వసతులు లేక,రవాణా సౌకర్యం లేక అనారోగ్యాల బారిన పడి వీరిలో 50 మంది మ ృతి చెందారని చెప్పారు. వారికి వచ్చే ఆదాయం వారి రవాణా ఖర్చులు,ఆసుపత్రుల ఖర్చులకు సరిపోతుందని వెల్లడించారు. అలాగే విశాఖ లోని రైల్వే ట్రాక్ అనుకుని సుమారు 17 ఎకరాలలో నివసిస్తూ ఉన్న పేద ప్రజలను తరలించి వారికి గ ృహ వసతి కల్పించడం లో తాత్సారం చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. ప్రస్తుతం విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సుల నిర్వహణ ద్వారా అయితే ప్రజలకు ఏమి ఒరిగింది లేదన్నారు. ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు శ్రీరామ్మూర్తి, రఘు రామ్, టి.ప్రకాష్ రావు, రాణి శర్మ, సి.భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న శర్మ

నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలి



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఎన్నికల మ్యానిఫెస్టోలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అఖిల భారత యువజన సమాఖ(ఏఐవైఎఫ్) పాత్రపల్లి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి శనివారం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం కల్పిస్తామన్న హామీను నిలబెట్టుకోవాలన్నారు. 2 కోట్లు ఉద్యోగాలు కల్పిస్తామని కేంద్రప్రభుత్వం యువతను మోసం చేసిందన్నారు. విశాఖలో మూడోవ పెట్టుబడి సదస్సు నిర్వహిస్తున్నారని, ఇప్పటివరుకు ఎన్ని పరిశ్రమలు వస్తాయో, ఎన్ని ఉద్యోగాలు కల్పించారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యన్నారయణ, మోహన్, రవి, చిన్నా తదతరులు పాల్గొన్నారు.

25న శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఇంటిగ్రల్ ఎస్టేట్స్ & డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో టొయోటా కారు షోరూమ్ ఎదురుగా గాయత్రి మెడికల్ కాలేజి ప్రక్కన కొమ్మాది ప్రాంతంలో ఈ నెల 25వ తేదీ ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటలవరకు లోక కళ్యాణార్థం విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ కలియుగ వైకుంఠంగా పేరుగాంచిన తిరుమల కొండపైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఏవిధంగా సేవలు నిర్వహించబడతాయో అదేవిధంగా "శ్రీ గోవింద సేవా అర్చక బృందం" వారి ఆధ్వర్యంలో శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో శ్రీ వేంకటేశ్వర వైభవ మహోత్సవ శ్రీ శ్రీనివాస కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నాము. 25వ తేదీ ఉదయం 6 గంటలనుండి 8 గంటలవరకు సుప్రభాత సేవ, తోమలా సేవ, అర్చన, కొలువు, బాలభోగ నివేదన, మంగళాశాసనం, తీర్థ ప్రసాద గోష్ఠి. ఉదయం 9 గంటల నుండి 11.30 గంటల వరకు శ్రీవారికి స్నపన మహోత్సవం, పంచామృతములు, సుగంధ ద్రవ్యాలు, అరుదైన మూలికా మిశ్రమ జలాలు, వివిధ రకాల నదీజలాలు, తీర్థ జలాలతో జరుగు అభిషేక సేవ, అలంకరణ, నివేదన, నీరాజన మంత్రపుష్పములు సమర్పించబడును. అదేరోజు సాయంత్రం 5 గంటల నుండి 9 గంటల వరకు వేద, నాద, సంగీత, సాహిత్య, సంకీర్తన సమ్మేళన సంయోగముతో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడును. ప్రముఖ దివ్యక్షేత్ర ఆలయ ఆగమ పండితులతో పాంచరాత్ర ఆగమ విధానములో పై కార్యక్రములన్నియు జరుపబడు ను. తిరు మల శ్రీవారి సాక్షాత్కారం మానసిక దర్శనం, మంగళ నీరాజనం, మహాదాశీర్వచనం జరుగును. కావున విశాఖవాసులు యావన్మంది శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి గోవింద నామస్మరణతో తరించమని కోరుచున్నాము. ఈ విలేకరుల సమావేశంలో ఇంటిగ్రెల్ ఎస్టేట్స్ & డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు గ్రంథి రాజేష్, ఎస్. రమేష్, వి. సుధాకర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు

ట్రూడోతో తేడాలు

ప్రపంచ దేశాల ముందు మన దేశంలో అన్నివర్గాల పట్ల సమభా వం ఉందని సమర్థించుకోవడం కష్టం. భారత్ ఉదారవాద, బహుళ సమాజ మనీ, ప్రజాస్వామ్య వ్యవస్థ అనీ పాశ్చాత్య సమాజాన్ని మెప్పించగలగాలె. ఇదే విధంగా సిక్కులు ఖలిస్థాన్ భావజాలం వైపు మొగ్గకుండా, మన రాజకీయ విలువలను బోధించాలె. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మన దేశం ఆచరిస్తున్న రాజకీయ విలువలే బలమైన ప్రచారాంశాలు. కెనడా ప్రధాని ట్రూడో మన దేశంలో వారం రోజుల పాటు పర్యటించినా ప్రభుత్వం కానీ, మీడియా కానీ పెద్దగా పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరం. ఒకప్పుడు జి7 కూటమిలో ప్రధాన పాత్ర పోషించిన కెనడా పెద్ద దేశాలలో ఒకటి. రాజకీయాలలో చిన్న వయస్కుడు, ఉదారవాద నాయకుడు అయిన ట్రూడోకు ఇతర దేశాలలో రాక్‌స్టార్‌కు ఉన్నంత క్రేజీ ఉన్నది. కానీ ఆయన పట్ల మన ప్రభుత్వం, మీడియా పట్టనట్టు ఉండటానికి కారణం- ఆయన కెనడాలోని ఖలిస్థాన్‌వాదులతో చెట్టాపట్టాలేసుకు తిరుగడం. ఇతర పెద్ద దేశాల నాయకులు వచ్చినప్పటి మాదిరిగా, ట్రూడోను ప్రధాని మోదీ విమానాశ్రయానికి వెళ్ళి ఆహ్వానించలేదు. తన సహజశైలిలో ఆహ్వానం పలుకుతూ ట్వీట్ కూడా చేయలేదు. ట్రూడో తాజమహల్ సందర్శిస్తే జిల్లా అధికారులు తప్ప ఇతర పెద్దలు లేరు. గుజరాత్ సందర్శించినప్పుడు మోదీ వెంటలేరు. ట్రూడో పర్యటన ముగింపు దశలో మాత్రం శుక్రవారం నాడు ప్రధాని మోదీ ఢిల్లీలో స్వాగతం పలికారు. కొన్నిరంగాల్లో ఒప్పందాలు కూడా కుదిరాయి. అటు స్వదేశంలోని సిక్కులను ఆకట్టుకోవాలె, ఇటు భారత్‌తో సంబంధాలు మెరుగుపరుచుకొని వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలనేది ట్రూడో ఆశ. కానీ ఈలోగా ఖలిస్థాన్ సానుభూతి పరుడు జస్పాల్ అత్వాల్ వివాదం తలెత్తడం తో పరిస్థితి మొదటికి వచ్చింది. ట్రూడో పర్యటన ఉదంతం ద్వారా అవసరమైతే భారత్ ఎంత కరుకుగా వ్యవహరిస్తుందో ఇతర దేశాలకు చాటినట్టయింది. భారత్ ఇంత కరుకుగా వ్యవహరించడానికి కెనడాలో, పాశ్చాత్య దేశాలలో సాగుతున్న ఖలిస్థాన్ కార్యకలాపాలు కారణం. పంజాబ్‌లో ఉగ్రవాదం మటుమాయమైనప్పటికీ, కెనడాలో ఖలిస్థాన్ వేర్పాటువాద భావజాలం ఇంకా బలంగా ఉన్నది. ఒక్క కెనడాలోనే కాదు, పాశ్చాత్య ప్రపంచమంతా కొత్త రూపం లో ఇంకా బలమైన పునాదితో ఖలిస్థాన్ ఉద్యమాన్ని నిర్మించే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఖలిస్థాన్ భావజాలం ఉగ్రవాద రూపంలో సఫలం కాదని భావించిన వారు ఇప్పుడు భిన్న పంథా చేపట్టారు. రెఫరెండం 2020 పేర రెండేండ్ల తరువాత ఖలిస్థాన్ కోసం ప్రజాభిప్రాయ సేకరణ జరపాలనే ప్రచారోద్యమం సాగుతున్నది. కొద్ది కాలం కిందట కెనడా గురుద్వారాల లోకి భారతీయ రాయబారులు రావడాన్ని నిషేధించారు. ఇప్పుడు ఈ నిషేధం అమెరికా, బ్రిటన్ తదితర దేశాలకు పాకింది. ఇటీవల పంజాబ్‌లో స్కాట్లాండ్‌కు చెందిన జగ్తార్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆయనపై హిందువాద సంస్థలకు చెందిన వారి హత్యకు బాధ్యుడనే అభియోగం ఉన్నది. దీంతో ఆయనను విడుదల చేయాలనే ప్రచారం విదేశాలలో సాగుతున్నది. కెనడా రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తున్న వారు భారత వ్యతిరేక ప్రచారంలో ప్రముఖ పాత్ర పోషిస్తుండటం గమనార్హం. ఖలిస్థాన్ ఉద్యమాన్ని తిరగదోడే పరిణామాలు భారత-కెనడా సంబంధాలను ప్రభావితం చేస్తున్నాయి. 1980 దశకంలో ఖలిస్థాన్ ఉగ్రవాదులు పంజాబ్ లో చెలరేగిపోతున్నప్పుడు, కెనడాలోని సిక్కుల నుంచి భారీగా మద్దతు లభించింది. కెనడా కూడా క్యుబెక్ రాష్ట్రంలో వేర్పాటువాదాన్ని ఎదుర్కొంటున్నది. ఫ్రెంచి మాట్లాడేవారు అధికంగా ఉన్న ఈ రాష్ట్రం కెనడా నుంచి వేరుపడాలనే వాదన ఉన్నది. వేర్పాటువాదం పాశ్చాత్య దేశాలలోనూ ఉన్నది. అమెరికా కూడా ఒకప్పుడు అంతర్యుద్ధాన్ని ఎదుర్కొన్నది. దక్షిణాది రాష్ట్రాలు విడిపోవాలని యత్నించినప్పుడు. అత్యంత క్రూరంగా అణచివేసింది. అణచివేత విధానాలు సమర్థనీయం కాదు కానీ, పాశ్చాత్య దేశాలు తమకో న్యాయం, ఇతరులకో న్యాయం అన్నట్టు గా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయి. కెనడాలోని దాదాపు మూడున్నర కోట్ల మొత్తం జనాభాలో సిక్కులు నాలుగైదు లక్షల మంది ఉంటారు. కానీ వీరంతా కొన్ని ప్రదేశాల లో కేంద్రీకృతమై ఉండటం వల్ల వీరి ఓట్లు కీలకమైనవిగా మారాయి. ఉదారవాద భావజాలం గల జస్టిన్ ట్రూడో సిక్కుల పట్ల సానుభూతితో ఉంటున్నారు. మోదీ క్యాబినెట్‌లో కన్నా తమ మంత్రివర్గంలో ఎక్కువమంది సిక్కులు ఉన్నారని ట్రూడో వ్యాఖ్యానించారు. ఖలిస్థాన్ అనుకూల ఖాల్సా సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ట్రూడో పర్యటన పట్ల ప్రధాని మోదీ మొదలుకొని పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ వరకు అంతా పార్టీ విభేదాలకు అతీతంగా ఏకాభిప్రాయంతో వ్యవహరించినట్టు కనిపిస్తున్నది. అయితే ట్రూడోపై ఎంత ఒత్తిడి తెచ్చినా కెనడాలో ఆంతరంగిక రాజకీయాల్లో ఆయన విధానాన్ని ప్రభావితం చేయడం కష్టం.

ఇదేనా నవ భారతం..!?



అభివృద్ధి సంగతేమోగానీ.. అవినీతిలో మాత్రం దేశం ఎగబాకుతోంది. "ప్రపంచ అవినీతి సూచి - 2017" పేరుతో ట్రాన్స్‌ఫరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన తాజా నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. దీంతో ప్రధాని మోదీ వల్లించే నీతి సూత్రాలన్నీ నీటి మూటలేనని తేలిపోయింది. అవినీతిపై ఆయన ప్రభుత్వం ప్రకటించిన తిరుగులేని యుద్ధం జరుగుబాటులో లేదని తెలిసిపోయింది. నిజానికి ఈ దేశానికి అవినీతి కొత్తేమీ కాదు. "అనాదిగా ఈ దేశంలో అవినీతి రాజ్యమేలుతోంది.." ఏండ్లుగా మనం వింటున్న మాటే ఇది. కానీ ఈ మాట వినిపించకుండా చేస్తానని మాటిచ్చి, ప్రజలను నమ్మించి అధికారం సాధించారు మోడీ. విదేశీ బ్యాంకుల్లో మూలుగుతున్న సుమారు 70 లక్షల కోట్ల నల్లధనాన్ని తిరిగి దేశానికి రప్పిస్తానన్నారు. ఆ సొమ్ముతో ప్రతీ భారతీయుడి ఖాతాలో 15లక్షలు జమ చేస్తానన్నారు. కానీ విదేశీ బ్యాంకుల్లోని ఆ నల్లధనంలో ఒక్క రూపాయి కూడా తిరిగి రాకపోగా స్వదేశీ బ్యాంకుల్లోని ప్రజాధనం లక్షల కోట్లు లూటీ అవుతోంది. ప్రజల ఖాతాల్లో నయాపైసా జమకా లేదు సరికదా ప్రజలు దాచుకున్న సొమ్ము కూడా తిరిగి తీసుకోలేని దౌర్భాగ్యం దాపురించింది. అవినీతి మరింతగా జడలు విప్పి సరికొత్త దారుల్లో బుసలు కొడుతోంది. గడిచిన నాలుగేండ్లుగా వెలువడుతున్న వరుస స్కామ్‌లతో అటు ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ తాజా నివేదిక ప్రకారం మోడీ ఏలుబడిలో అవినీతి మరింత పెరిగింది.


ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సర్వే మన దేశంలోని అవినీతి లోతెంతో ప్రపంచం మొత్తానికి ఎత్తిచూపింది. ఈ సంస్థ 2017 సంవత్సరానికి గాను అవినీతి నిరోధంపై ప్రకటించిన ర్యాంకుల్లో భారత్‌కు 81వ స్థానం దక్కింది. 2016తో పోలిస్తే ఈ ర్యాంకు 79 నుండి 81కి దిగజారింది. 2015లో 76వ స్థానంలో ఉన్న భారత్ వరుసగా 79, 81 స్థానాలకు పడిపోవడం దేశంలో పెరుగుతున్న అవినీతి గ్రాఫ్‌ను సూచిస్తోంది. 180 దేశాల్లో అవినీతిపై జరిపిన ఈ సర్వేలో 81వ స్థానంలో నిలిచిన భారత్, ఆసియా, పసిఫిక్ దేశాలలో మాత్రం అగ్రస్థానంలో నిలిచింది. గతేడాది తరువాత మనదేశంలో అవినీతి 41శాతం పెరిగింది. అవినీతిలో పోటీ అమ్యామ్యాల జోరు తీవ్రమైంది. 0 నుండి 100 మార్కుల వరకూ ఇచ్చిన స్కోర్ కార్డులో భారత్‌కు దక్కింది 40 మార్కులే. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ అధ్యయనం ప్రకారం 100 మార్కులు వస్తే అది అత్యంత నీతివంతమైన దేశం. సగటు మార్కులు సాధించిన దేశాలన్నీ అవినీతిమయ దేశాలు. సగటుకంటే తక్కువ మార్కులు వచ్చిన దేశాలు అత్యంత అవినీతిమయమైన దేశాలు. దేశాల మొత్తం సగటు 43 మార్కులు కాగా, భారత్‌కి వచ్చింది 40 మార్కులే..! అంటే ఈ నివేదిక భారతదేశాన్ని అత్యంత అవినీతిమయ దేశాలలో ఒకటిగా పరిగణిస్తుండటం గమనార్హం. దీనిని బట్టి మోడీ సర్కార్ చేపట్టిన పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టీ అమలు మన అవినీతి తలరాతను ఏమాత్రం మార్చలేకపోయాయని అర్థమవుతోంది.

ఇక అవినీతికి ఎదురొడ్డి నిలవటం భారత్‌లో ప్రాణాలకే ప్రమాదమని ఈ నివేదిక పేర్కొనడం మరో ఆందోళన కలిగించే అంశం. అవినీతికి వ్యతిరేకంగా పోరాడిన జర్నలిస్టులను, యాక్టివిస్టులను బెదిరించడం, చంపేయడం భారత్, ఫిలిప్పీన్, మాల్దీవుల్లో ఎక్కువగా ఉందని నివేదిక చెపుతోంది. మొత్తం ఆసియా, ఫసిఫిక్ దేశాల్లోనే ఈ మూడు దేశాల్లో అవినీతి వ్యతిరేక ఉద్యమకారుల పరిస్థితి దారుణంగా ఉందని హెచ్చరిస్తోంది. దీనిని బట్టి మన దేశంలో అవినీతి శక్తులు ఎంత బలంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. దేశంలో అవినీతి కేసుల్లో ఇరుక్కున్న ఎంపీలు 31శాతం ఉండగా, అవినీతికి పాల్పడుతున్న ఇతర రాజకీయ నేతలగణం 78శాతం ఉండటం ఈ అవినీతి మూలాలను, ఈ శక్తుల బలాబలాలను తెలియజేస్తోంది. పోలీస్ స్టేషన్లు మొదలు ప్రభుత్వ కార్యాలయాలూ, ప్రభుత్వ సంస్థలూ, కోర్టుల వరకూ అడుగడుగునా ఏ ప్రభుత్వ సేవలు పొందాలన్నా లంచం తప్పనిసరైన ఈ దేశంలో అధికారులూ రాజకీయ నేతలే కాదు, ఇప్పుడు మత పెద్దలూ అవినీతికి అతీతులు కాదని ఈ నివేదిక తేల్చడం విశేషం. ఇది మోడీ ప్రభుత్వం సాధించిన అదనపు ఘనత..!

భారత్ అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. మరేదేశానికీ లేనంత యువ సంపత్తీ, విస్తారమైన మానవ వనరులు, అపారమైన సహజ వనరులూ ఈ దేశం సొంతం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థనే ప్రభావితం చేయగల సత్తా ఉన్న దేశం. ఇన్ని సానుకూలతలు ఉండికూడా నేడు దేశం అభివృద్ధిలో ప్రపంచంలో పోటీపడలేక పోతున్నదంటే ప్రధాన ఆటంకం అవినీతే... అయితే విషాదమేమిటంటే.. దశాబ్దాలుగా మన ఏలికలు దేశంలో అవినీతిని అతి సాధారణాంశంగా మార్చేశారు. ప్రభుత్వాలేవయినా ఇక్కడ స్కామ్‌లు సాధారణం..! స్కామ్ ఏదైనా వేలు లక్షల కోట్లు దోచేయడం సర్వసాధారణం..!!

అన్నిటికీ మించి ఇంత జరుగుతున్నా ఇదీ మన వ్యవస్థ అని జీర్ణించుకుని సర్దుకుపోవడం ఇంకా సాధారణమైంది. ఫలితంగా అభివృద్ధి మందగించడమే కాదు దాని సమతుల్యత కూడా దెబ్బతింటున్నది. ఇది తీవ్రమైన అసమానత లకు దారి తీస్తోంది. గతేడాది సృష్టించిన దేశ సంపదలో 73శాతం కేవలం ఒక్కశాతం కుబేరుల చేతుల్లో చేరిందంటే అందుకు కారణమేమిటి..!? ఈ పెరుగుతున్న సంపద, తీవ్రమవుతున్న అసమానతలూ దేశాన్ని ఎలా తయారు చేస్తున్నాయి..? దేశం సంపన్నమే అవుతోంది.. కానీ ప్రజలు మాత్రం కడుపేదలుగా మారుతున్నారు..! ఇదేనా ప్రధాని సాగిస్తున్న నవ భారత నిర్మాణం..!?

బుద్ధుడు సందేశాలు



కొడుకుని ఎలా పిలవాలో తెలియలేదు

దాన్ని బుద్ధునికి అందించిన దూతల ఇలా అన్నాడు. "ఓ విశ్వ విఖ్యాత తథాగతా! మీ తండ్రి కమలం సూర్యోదయం కోసం, చకోరం వెన్నెల కోసం ఎదురు చూసినట్లు మీరాక కోసం చూస్తున్నాడు."

తండ్రి ప్రార్థనను తథాగతుడు మన్నించాడు. కపలిలవస్తు నగరానికి ప్రయాణమయ్యాడు. ఈ సమాచారం రాజ్యంలో అందరికీ తెలిసింది. "యువరాజు సిద్ధార్థుడు ఇంటి నుంచి వెళ్లిపోయి, సన్యాసిగా తిరుగుతూ, లక్ష్యాన్ని సాధించి, జ్ఞాన సముపార్జనచేసి, బుద్ధుడై ఇప్పుడు తిరిగి వస్తున్నాడు". అని ప్రజలంతా చెప్పుకొన్నారు. శుద్ధోదనుడు బంధువులను, మంత్రులను తోడు తీసుకొని సిద్ధార్థునికి ఎదురు వెళ్లాడు. దూరం నుంచే తన పుత్రుని చూసి, ఆహా! ఏమి ఆ ఠీవి, ఏమి ఆ సొగసు, అని మురిసిపోయాడు. కొడుకును సమీపించేసరికి ఆయనకు నోట మాట రాలేదు. హృదయం ఆనందంలో మునిగిపోయింది. "శ్రమణుడైన నా పుత్రుడు ఎంత సన్నిహితంగా ఉన్నా మా ఇద్దరి మధ్య చాలా దూరం ఉన్నది. ఈ మునీశ్వరుడు నా కొడుకైన సిద్ధార్థుడు కాదు. పవిత్రుడైన బుద్ధుడు. మానవ జాతికి ఉపదేశమిస్తున్న ప్రభువు. సత్యాన్ని కనుగొన్న ధన్యజీవి." అనుకొన్నాడు. రథం దిగి కొడుకుకు నమస్కరించాడు. "ఏడేళ్లు అయ్యింది నిన్ను చూసి. ఈ క్షణం కోసం ఎంత ఎదురు చూశానో" అన్నాడు. శాక్యముని తండ్రికి ఎదురుగా కూర్చొనగా, శుద్ధోదనుడు అదే పనిగా తనయుని వంక చూస్తూ కొడుకును ఎలా పిలవాలో తెలియక తికమక పడ్డాడు. అతడిని పేరు పెట్టి పిలవడానికి సాహసించలేకపోయాడు. 'సిద్ధార్థా, ఈ ముసలి తండ్రిపై దయజూపు. తిరిగి నా దగ్గరకు వచ్చి నా కొడుకుగా ఉండవూ". అని దీనంగా మనస్సులోనే అనుకొన్నాడు. ఆ మాటలు పైకి అనలేక దిగాలుపడి కూర్చొన్నాడు. సంతోసంతోను విచారంతోనూ అతడు ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. చివరికి ఇలా అన్నాడు. "నీకు నా రాజ్యాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. కాని దాన్ని నీవు మట్టిలా చూస్తాడు. అంతకు మించి విలువనివ్వవు."

దానికి బుద్ధుడిలా సమాదానమిచ్చాడు. "నాకు తెలుసు రాజుగారి హృదయం నాపై ప్రేమతో నిండిపోయింది. కొడుకు కోసం ఆయన ఎంతో పరితపిస్తున్నాడు. కొడుకుపై గల ప్రేమానురాగాలతో సమానమైన విధంగా దేశ ప్రజలందరినీ ఆయన కరుణతో చూసినప్పుడు, సిద్ధార్థుని కంటే మిన్నగా వారి నుంచి ప్రేమను పొందవచ్చు. ధర్మ బోధకుడు, సత్య ప్రవక్త అయిన బుద్ధునికి స్వాగతిమివ్వవచ్చు.

ఆరోగ్యం




మందార పువ్వులతో బరువు తగ్గొచ్చు

మందార పువ్వులతో తయారు చేసిన టీని తాగితే బరువు తగ్గవచ్చు. అంతేకాదు మనకు కలిగే ఇతర అనారోగ్య సమస్యలు కూడా తొలగిపోతాయి. మరి మందార పువ్వుల టీని ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందామా.

ఒక పాత్రలో కొంత నీటిని తీసుకుని బాగా మరిగించాలి. అనంతరం ఆ నీటిని స్టవ్ మీద నుంచి దించాలి. కొన్ని మందార పూలను తీసుకుని వాటిలో తొడిమ, పుప్పొడి భాగాలను తొలగించి కేవలం పువ్వు రెక్కలను మాత్రమే తీసుకోవాలి. వాటిని మరిగించిన నీటిలో వేసి అలాగే 10 నిమిషాల పాటు ఉంచాలి. అనంతరం ఆ నీటిని వడకట్టాలి. ఆ నీటిలో కొద్దిగా నిమ్మరసం, దాల్చిన చెక్క పొడి, తేనె వంటివి వేసి కలుపుకుని వేడిగా ఉండగానే తాగేయాలి. ఇలా మందార పువ్వులను తెచ్చి టీలను తయారు చేసుకోలేని వారి కోసం మందార టీ బ్యాగ్‌లు కూడా మార్కెట్‌లో లభిస్తున్నాయి. వాటిని కూడా వాడవచ్చు.

మందార పూల టీని నిత్యం తాగడం వల్ల శరీరంలో అధికంగా ఉన్న కొవ్వు కరిగి బరువు తగ్గుతారు. ఇది గ్లూకోజ్, ఫ్యాట్స్ వంటి వాటిని శరీరంలో త్వరగా కలవకుండా చేస్తుంది. దీంతో దేహంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోదు. అంతేకాకుండా మందార పూల టీ వల్ల గుండె సంబంధిత వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మధుమేహంతో బాధపడుతున్న వారికి ఎంతో మేలు చేస్తుంది. పలు రకాల క్యాన్సర్‌లకు మందుగా పనిచేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉండడం వల్ల రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. శరీరానికి శక్తిని, ఉత్తేజాన్ని ఇస్తుంది.

చరిత్రలో ఫిబ్రవరి 25



1894 : ప్రముఖ ఆధ్యాత్మిక గురువు మెహర్ బాబా జననం (మ.1969).

1961 : ప్రముఖ రచయిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి మరణం (జ.1891).

1966 : శ్రీలంకకు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు డాన్ అరుణసిరి జననం.

1974 : భారతీయ సినిమా నటి దివ్యభారతి జననం (మ.1993).

1981 : బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ జననం.

1998 : ఆకాశవాణి (ఆల్ ఇండియా రేడియో)'టెలిఫోన్ చేస్తే వార్తలు చెప్పే విధానం' ప్రవేశపెట్టింది.

2004 : తెలుగు సినీ నిర్మాత మరియు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, బి.నాగిరెడ్డి మరణం (జ.1912).

2010 : స్వాతంత్ర్య సమరయోధుడు, నిజాం విమోచన పోరాటయోధుడు కాటం లక్ష్మీనారాయణ మరణం (జ.1924).

మెహెర్ బాబా (1894 ఫిబ్రవరి 25 - 1969 జనవరి 31) భారతదేశానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు. ఆయన జన్మనామం మెర్వన్ షెరియార్ ఇరానీ. ఆయన తాను ఒక భగవంతుని అవతారంగా ప్రకటించుకున్నాడు. మెర్వన్ షెరియార్ ఇరానీ 1894లో మహారాష్ట్రలోని పూనాలో పుట్టాడు. ఆయన తల్లి దండ్రులు జొరాష్ట్రియన్ మతానికి చెందిన వాళ్ళు. 19 సంవత్సరాల వయసులో ఆయన ఆధ్యాత్మిక అన్వేషణ ప్రారంభమైంది. అందులో భాగంగా అయిదుగురు ఆధ్యాత్మిక గురువులని కలిశాడు. తరువాత 1922 లో ఆయనే ఒక సంప్రదాయాన్ని ప్రారంభించి 27 ఏళ్ళు వచ్చేసరికి శిష్యులను సంపాదించుకున్నాడు. జులై 10 1925 నుంచి తనువు చాలించేంత వరకు మౌనదీక్షలో ఉన్నాడు. కేవలం చేతి సైగలతో, అక్షరాల పలకతోనే సంభాషించేవాడు. ఆయన తన భక్తబృందంతో జనబాహుళ్యానికి దూరంగా దీర్ఘకాలం గడిపేవాడు. అందులా చాలాసార్లు ఉపవాసం చేసేవాడు. విస్తృతంగా పర్యటించాడు. ప్రజలతో బహిరంగ సమావేశాలు నిర్వహించి కుష్టువ్యాధిగ్రస్తులకు, పేదవాళ్ళకు, మానసిక వ్యాధులతో బాధ పడుతున్నవారికి సేవలు చేసేవాడు. 1931లో మొదటిసారి విదేశాల్లో పర్యటించి అనేకులను అనుచరులుగా చేసుకున్నాడు. 1940 వ దశకమంతా బాబా సూఫీలో భాగమైన మాస్ట్ అనే ప్రత్యేక వర్గానికి చెందిన ఆధ్యాత్మిక సాధకులతో కలిసి పనిచేశారు.

దిన ఫలాలు

ఆదివారం -25-2-2018

మేషం: గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు. వాహనయోగం ఉంది. ప్రోత్సాహం లభిస్తుంది.

వృషభం: మిత్రులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. ఆర్థిక ఒడిదొడుకుల నుంచి బయటపడతారు. ఉద్యోగులకు స్థానచలనం తప్పదు. వస్తులాభం ఉంది.

మిథునం: ఆకస్మిక ప్రయాణాలు ఉంటారు. నూతన మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి.

కర్కాటకం: కొత్తగా ప్రారంభించిన వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

సింహం: కుటుంబంలో తలెత్తిన సమస్యలు పరిష్కారమవడంతో ప్రశాంతత పొందుతారు. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

కన్య: బంధువులతో ఏర్పడిన విబేధాలను పరిష్కరించుకుంటారు. అనారోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. దీర్ఘకాలిక రుణాల నుంచి విముక్తి లభిస్తుంది.

తుల: ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

వృశ్చికం: ప్రముఖులను కలుసుకుంటారు. రాజకీయ, కళారంగాల వారికి సన్మానయోగాలు ఉన్నాయి. ఆస్థి వివాదాలు పరిష్కారం కావడంతో లబ్దిపొందుతారు.

ధనస్సు: వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. బంధువుల నుంచి ఎదురైన ఇబ్బందులు సమసిపోతాయి.

మకరం: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వస్తుంది. విలువైన వస్తువులు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు. మిత్రులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు.

కుంభం: ముఖ్యమైన పనులు నిదానంగా సాగుతాయి. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. ఆరోగ్యం విషయంలోనూ, వాహనం నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి.

మీనం: కుటుంబసభ్యులతో కలిసి సంతోషంగా గడుపుతారు. వాహనం కొనుగోలుచేయాలనే కోరిక నెరవేరుతుంది. ధన, వస్తులాభాలు ఉన్నాయి. సంఘంలో ఆదరణ పెరుగుతుంది.

శ్రీవేంకటేశ్వర వైభవము

శ్రీవారికి నైవేద్యంగా గో నవనీతం



అర్చకులు శ్రీస్వామి వారి స్నానశాటీని తొలగించి ప్లోతవస్త్రము (తడితుడిచెడు వస్త్రముతో శ్రీవారి శరీరమం దంతయు తడి లేకుండునట్లు తుడిచెదరు. శ్రీవారి శిరస్సు నకు (కిరీటమును) ఒక పొడి వస్త్రముఉ రమణీయముగా చుట్టెదరు. జియ్యంగార్లు ఆలవట్టముతో (పట్టువిసరెతో) శ్రీవారికి విసురుచుందురు. అర్చకులు శ్రీవారికి 24 మూరపొడవుగల సరిగపట్టంచు దోపతిని అతి రమణీయముగా ధరింపచేసి అట్టి 12 మూరగల ఉత్తరీయమును పల్లెవాటుగా వేసి, కర్పూర పాత్రమునుండి పచ్చక ర్పూరమును, కస్తూరిని తీసుకొని శ్రీవారి తిరుముఖమండల కాంతులు ప్రకాశించునటుల యథాప్రమాణముగా సుందర ముగా ఊర్ధ్వపుండ్రమును సమర్పించెదరు. దివ్య ప్రబంధానుసంధానము ఆగిపోవును. వెంటనే శ్రీవారికి గో నవనీతం (వెన్న)పంచదార నివేదనముచేసి ముఖవాసము (తాంబూలము)ను సమర్పించెదరు. అంతట సువర్ణ నీరాజన పాత్రము నందు శ్రీవారికి పచ్చకర్పూర హారతి చేయుచూ తెరను తీయుదురు. అప్పుడు అభిషేక దర్శన సేవాపరరాయణులగు భక్తజనులలో మనోహరమైన ఒక కలకలము బయలుదేరును. అందరు, ఆనందమును ఔత్సుక్యమును మొదలగు భావములను అనుభవించుచూ శ్రీవారి స్వతస్సిద్ధ దివ్య సౌందర్య సన్నివేశావహృతచిత్తులై దేవత్వమును పొందిన వారివలె రెప్పలను వాల్చక తదేక ధ్యానముతో ఉద్గ్రీవులై (మెడలెత్తిన వారలై శ్రీవారిని దర్శించుచుందురు. అభిషేక ము పూర్తియగుటచే జియ్యంగార్లు అధికారులు మొదలగువారు సన్నిధినుంచి దేవాలయ పురోభాగమునకు వెళ్లుదురు.

పిమ్మట అర్చకులు, ఇతర అధికారులయొ క్కయు శ్రీవారి కైంకర్య పరులయొక్కయు అభిషేక కైంకర్య పరుల యొక్కయు, అభిషేక దర్శక సేవాపరాయణులయొక్కయు శిరస్సులయందు శ్రీవారి అభిసేకోదకమును ప్రోక్షించుచూ వారలను పునీతులను చేయుచూ ఆర్జితమగు శ్రీవారి అభిషేక దర్శనమును పూర్తిచేయుదురు.

అలంకారసమర్పణము

వెంటనే అర్చకులు శ్రీవారి ఊర్ధ్వపుండ్రమునకు గాను శ్రీజియ్యంగారు ఇచ్చిన పచ్చకర్పూర కస్తూరి పాత్రమును తీసుకొనగానే వారు ప్రబంధ తొడక్కంచేసి శేషపరిమళమును వారల యేర్పాటు ప్రకారము తీసుకుని అంతర్ద్వారము ముందు భాగమునకు వెళ్లెదరు. అంతట అర్చకులు అంతర్ద్వారము తలుపులు వేసి ఏకాంతముగా శ్రీవారికి ఊర్ధ్వపుండ్ర వస్త్రాభరణాద్యలంకారములను సమర్పించెదరు. ఆ సమయమున శ్రీ జియ్యంగార్లు, అధ్యాపకులు, ఆచార్య పురుషులు అంతర్ద్వారము యొక్క ముందుభాగమున పంక్తులుతీరి పద్మాసనమున కూర్చుండి దివ్య ప్రబంధము నాచ్చియార్ తిరుమెళి పాశురములను గానము చేయుచుం దురు. పిమ్మట అర్చకులు తగుయేర్పాట్లు చేసుకుని శ్రీవారికి పచ్చకర్పూరముతో మామూలు ప్రకారము ఊర్ధ్వపుండ్రము ను మధ్యభాగమును కస్తూరితో తిలకపుండ్రమును అతిరమ ణీయముగా సమర్పించెందరు. దివ్యప్రబంధగానము ఆగిపోవును.

శంఖచక్రోర్ధ్వ పుండ్రాదులచే చిత్రింపబడిన బంగారు సరిగ పట్టణచుతోకూడిన 24 మూర పొడవు 4 మూర వెడల్పు గల అమూల్యమైన బంగారుసరిగ పట్టుధోవతిని అతిసుందరముగా సమర్పించి, 12 మూర పొడవు 2 మూర వెడల్పుగల అమూల్యమైన సరిగపట్టంచుతో కూడిన పట్టు ఉత్తరీయమును పల్లెవాటుగా వేయుదురు.

హృదయ ప్రదేశము నందు కపాయిని (గాత్రసంవరణ వస్త్ర విశేషమును) సమకూర్చి కఠారి వస్త్రమును సమర్పించెదరు. ఈ కఠారి వస్త్రముతో శ్రీవారి సూర్యకఠారియను ఖడ్గ సంబంధము కలిగి ప్రకాశించుచూ భక్తులకు దర్శనమిచ్చుచుండును.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
ఆదివారం 25-2-2018

ఘనంగా థింకింగ్ డే


సర్టిఫికేట్‌ను అందజేస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: బేడన్ పవల్ అండ్ మిసెస్ బేడన్ పవల్ జన్మదినం సందర్భంగా థింకింగ్ డే పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టెంట్, ఫిక్సింగ్, ఫ్లాగ్‌పోల్ కనస్ట్రక్షన్, క్విజ్ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ వేడుకల్లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కమిషనర్ ఆర్. జయప్రకాష్‌నారాయణ, అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి బుద్ద మహలక్ష్మినాయుడు, వైద్యులు కె. విష్ణుమూర్తి, కేవీ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలో నివాస గృహాలు, మంచినీరు ప్రాజెక్టు పూర్తి చేస్తాం

మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి

నివేదిక సమర్పిస్తున్న కమిషనర్ వేగి సత్యనారాయణ

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: మున్సిపాలిటీలో ప్రధాన సమస్యలుగా ఉన్న రెండు భారీ ప్రాజెక్టులను ఈ ఏడాదిలో పూర్తి చేసేందుకు ప్రణాళిక తయారు చేశామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశంలో ఛైర్‌పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలు నివాస గృహాల కోసం ఎన్నాళ్ళ నుంచో ఎదురుచూస్తున్న సమయం కలిసి వచ్చిందని, ఎన్టీఆర్ గృహ నిర్మాణం పేరు మీదుగా జీప్లస్ 3 ఇళ్ల నిర్మాణం ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ జరిగిందని, ఇది రెండు చోట్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, పెంజెరువు, దుర్గాదేవి గుడివద్ద, శేషుకొండ సమీపంలోను స్థల సేకరణ జరిగిందన్నారు. ఈ మార్చి నెలలో టెండర్లు పిలిచి నిర్మాణ సంస్థలకు అప్పగించడం జరుగుతుందన్నారు. ప్రజలకు అవసరమైన సమగ్ర మంచినీటి ప్రాజెక్టు కూడా గతంలో మంజూరైనా ఇప్పటి వరకు నిధులులేక మాటలు చెబుతూనే రావలసి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు కూడా నిధులు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నెల్ ఇవ్వడంతో ఈ ప్రాజెక్టు కూడా మార్చిలో కార్యరూపం దాల్చనుందన్నారు. ఈ మంచినీటి ప్రాజెక్టు నిర్మాణం ప్రణాళిక ఇప్పటికే తయారు చేశామని, వరహానది, ఇందేశమ్మ వాక నుంచి మంచినీరును పంపింగు చేసి వీరన్న కొండపైన స్టోరేజీ ట్యాంకు ఏర్పాటు చేసి మున్సిపాలిటీ పరిధిలో గల 24 వార్డులకు సుమారు 12 ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మాణం చేసి ప్రతీ ఇంటికి సమగ్ర మంచినీరు సరఫరా చేసేందుకు ప్రణాళిక ఏర్పాటు చేశామని రమాకుమారి అన్నారు. కమిషనర్ వీపీ సత్యనారాయణ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఈ ఏడాది మార్చిలోగా సుమారు 30లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణం, వీధి లైట్లు, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఇప్పటి వరకు ఇంటి పన్నులు కట్టనివారికి నోటీసులు ఇచ్చి ఆస్తుల జప్తు వ్యాన్‌తో పట్టణంలో ప్రచారం చేయడం వలన ఇంటి యజమానులు స్పందించి పన్నులు చెల్లించేందుకు ముందుకు వచ్చారన్నారు. ఇంకా ఏమైనా ఉంటే కౌన్సిలర్లు, ఆయా వార్డుల్లో గల ఇంటి యజమానులతో మాట్లాడి సకాలంలో చెల్లించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ, కౌన్సిలర్లు బొద్దేడ చంద్రరావు, మళ్ల శైలజ, పదాల సూరిబాబు, యల్లపు గోపీ, పందూరి శ్రీనివాసరావు, బొదెపు ఆదిశేషు, కోదుగుడ్డు రాజేశ్వరి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా సాధనకై పోరాడాలి


మాట్లాడుతున్న ఐఆర్ గంగాధర్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పించడంలోనూ, విభజన హామీలు అమలుపరచడంలోను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్‌పార్టీ అనకాపల్లి నియోజకవర్గ నాయకుడు, న్యాయవాది ఐ.ఆర్. గంగాధర్ విమర్శించారు. శనివారం జరిగిన కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆంధ్రులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ నిర్దిష్ట ప్రణాళికతో రాష్ట్రంలో ప్రత్యేకహెూదాకై పోరాడుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశంపార్టీ గాని, ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్‌సీపీ గాని కేంద్ర ప్రభుత్వంతో లాలూచిపడి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పసుపులేటి బాలరాజు సారధ్యంలో సోమవారం అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, విద్యావంతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఐఆర్ గంగాధర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అనకాపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎగ్గాడ భాస్కరరావు, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కోరుబిల్లిపరి,తుట్టా రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జయవీర్ వివాహ దినోత్సవ వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు, కుటుంబ సభ్యులు


జయవీర్ దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కుమారుడు, యువ నాయకుడు దాడి జయవీర్-రామలక్ష్మిల వివాహ దినోత్స వేడుకలు శనివారం ఆయన స్వగృహంలో నిరాంబరంగా నిర్వహించారు. ఈ మేరకు జయవీర్ దంపతులకు జయమిత్ర మండలి సభ్యులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జయవీర్ దంపతులకు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

రేబాక అగ్నిప్రమాదంలో గాయపడిన ఇద్దరు వ్యక్తులు మృతి

మృతులు రేబాకవాసి శ్రీనివాసరావు, గాజువాకవాసి గోవింద


సియాద్రి శ్రీనివాసరావు(ఫైల్‌ఫోటో)

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: మండలంలోని రేబాక గ్రామం సమీపంలో చింతనిప్పుల అగ్రహారం రెవెన్యూ పరిధిలోగల పాత టైర్ల కంపెనీలో ఇటీవల జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో ఆరుగురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అయితే వీరంతా విశఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. వీరిలో గాజువాకకు చెందిన విరోతి గోవింద శుక్రవారం తెల్లవారుజామున, అలాగే రేబాకకు చెందిన సియాద్రి శ్రీనివాసరావు శనివారం కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో ఈ ప్రమాదంలో గాయపడిన ఆరుగురిలో ఇద్దరు మృత్యువాత పడ్డారు. గోవింద, శ్రీనివాసరావులు మృతి చెందడంతో గాజువాకలో, రేబాకలో విషాదఛాయలు అలుముకున్నారు. చేతికి అందివచ్చిన కుమారుడు మృత్యువాత పడడంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అలాగే శ్రీనివాసరావు కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. దిలా ఉండగా టైర్ల యజమానిని పోలీసులు అదుపులోకి విచారణ చేస్తున్నారు.

సింహగిరిపై లడ్డూ కొరత

2 నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంపై విధులను బహిష్కరించిన వంటసాల సిబ్బంది



సింహాచలం, న్యూస్‌లీడర్: లడ్డు ప్రసాదం దొరకక భక్తుల ఆవేదన. ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం సింహాద్రి అప్పన్న సన్నిధిలో పులిహోర, లడ్డు ప్రసాదం అంటే భక్తులు ఎంతగానో ఇష్టపడతారు. ముఖ్యంగా ఇక్కడ పులిహోర ప్రసాదం అంటే భక్తులు మరింతగా కావాలని కొనుక్కు వేడుతూవుంటారు. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా లడ్డు తయారీ సిబ్బంది విధులను బహిష్కరించారు. తమకి రెండు నెలలుగా జీతాలు పాట కాంట్రాక్టర్ ఇవ్వ లేదని, జీతాలు లేకుండా తాము ఏ విధంగా పెళ్ళాం, పిల్లలని పోషించుకుంటామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే తమ జీతాలు ఇచ్చేదాక ప్రసాదం తయారు చేయలేమని వారు చెపుతున్నారు. మరో ప్రక్క ప్రసాదాల కాంట్రాక్టర్ మారడంతో ఒక నెల జీతం మాత్రమే పాట కాంట్రాక్టర్ ఇవ్వాలని, వెంటనే వారిని పిలిపించి , వివాదాన్ని పరిష్కరిస్తామని ఆలయ అధికారి అంటున్నారు. భక్తులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదని రెపటినుంచి అందరికి, ప్రసాదం అందుతుందని చెపుతున్నారు.

విద్యార్థి దశ నుంచే భద్రతను పాటించాలి



మద్దిలపాలెం, న్యూస్‌లీడర్: విద్యార్థులు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండటమే కాకుండా రోడ్డు భద్రతను పాటించాలని హర్ష మోటార్స్ సేల్స్ ఎస్ఎం కీర్త కృష్ణ పేర్కొన్నారు. మద్దిలపాలెంలో గల హర్ష మోటార్స్‌లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన హర్ష మోటార్స్ ఎస్ఎం సేల్స్ కీర్తి కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మనస్సులో నాటితో వారు వారి తల్లిదండ్రులు, తోటి వారికి భద్రతగా ఉండాలని కోరారు. డ్రైవింగ్ చేసినప్పుడు పాటించవలసని జాగ్రత్తలు తెలిపారు. విద్యార్థులకు డ్రైవింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం


దంత పరిక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గాజువాక : న్యూస్‌లీడర్
మానవ శరీరంలో దంతాలు ప్రత్యేకమైన క్రియాశీలక పాత్రను పోషిస్తాయని వాటిని కాపాడుకోవలసిన అవస్యకత ఉందని పార్థాడెంటల్ గాజువాక శాఖ డా॥ సంధీప్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శనివారం గాజువాక పార్థా డెంటల్ క్లీనిక్‌లో జర్నలిస్టు కుటుంభ సభ్యులకు ఉచిత డెంటల్ చెకప్ కార్యక్రమం నిర్వహించి దంత పరిక్షలతో పాటుగా దంత సంరక్షణకై సూచన, సలహాలు చేసారు. ఈ సందర్భంగా డా॥ సంధీప్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న పార్థా డెంటల్ క్లీనిక్‌లో ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్థా డెంటల్ క్లీనిక్ డైరెక్టర్ డా॥ పార్థసారథి డెంటల్ చెకప్‌ను సామాన్య ప్రజలకు అందుబాట్లోకి తీసుకొని వచ్చేందుకు బజాజ్ ఫైనాన్స్ ద్వారా లోన్ సౌకర్యాన్ని అందుబాట్లోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఒక్క రూపాయి చెల్లించి లక్షల రూపాయల ఖర్చు కాగలిగే దంత చికిత్సలతో పాటుగా దంతాలకు క్లీప్, కొత్త దంతాలు అమర్చే కార్యక్రమాలు నిర్వహించేందుకు లోన్ సౌకర్యం ఉందని తెలిపారు. తీసుకొన్న లోన్‌కు నెలవారీ చెల్లింపులు చేసుకొనే వెలుసుబాటు ఉందని తెలిపారు. జర్నలిస్టు సోదరుల కుటుంభాల సౌకర్యార్ధం ఉచిత దంత చెకప్ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువాకలో వివిధ పత్రికలు, చానెల్‌లలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల కుటుంభ సభ్యులు, డెంటల్ క్లీనిక్ సిబ్బంది పాల్గొన్నారు.

మే నెల నాటికి మోడల్ పోలీస్ స్టేషన్ సిద్ధం


చురుగ్గా సాగుతున్న మోడల్ పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణ పనులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: అనకాపల్లి మోడల్ పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి కోటి 40 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. ఈ నిధులతో అనకాపల్లి క్రైం పోలీస్‌స్టేషన్ వెనుక గల ఖాళీ స్థలంలో మూడు నెలల క్రితం నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు అధికారుల పర్యవేక్షణలో శరవేగంగా జరుగుతుంది. నూతన రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో మోడల్ పోలీస్‌స్టేషన్ భవనాలను కొన్ని జిల్లాల్లో నిర్మించడం జరుగుతుంది. ఇందులో భాగంగా విశాఖజిల్లాలో నర్సీపట్నం, అనకాపల్లి, ఎంవీపీ కాలనీ, పీఎం పాలెంల్లో ఈ మోడల్ పోలీసుస్టేషన్ భవనాలను నిర్మిస్తున్నారు. ఇప్పటి వరకు పట్టణ నడిబొడ్డున ఉన్న లా అండ్ ఆర్డర్ పోలీస్‌స్టేషన్ ఇక్కడకు మార్పు జరుగుతుంది. ఈ మోడల్ పోలీస్‌స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏసీ రూంతో పాటు ఫర్నీచర్, కంప్యూటర్ రూమ్స్, వీడియోవాల్స్, వర్క్‌స్టేషన్, ఫిర్యాదుదారులు వేచి ఉండే గదులు కూడా ఏసీ సదుపాయం ఉంటుంది. భవన నిర్మాణంలో ఇంటీరియల్‌కు ప్రథమ ప్రాధాన్యతనివ్వడం జరుగుతుంది. ఈ విషయమై పోలీస్ హౌసింగ్ డీఈ పైడిరాజును వివరణ కోరగా మే నెల నాటికి భవన నిర్మాణ పనులను పూర్తి చేసి సంబంధిత శాఖకు అప్పగించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఘనంగా పెంటకోట అప్పారావు వర్ధంతి



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 41 వార్డు తెలుదేశం పార్టీ మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ స్వర్గీయ పెంటకోట అప్పారావు 4వ వర్ధంతి వేడుకలు బిటిఐ జంక్షన్ కూడలిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యులు మహిళలు టీడీపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు పెంటకోట అజయబాబు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా పేదలకు పండ్లు, బట్టలు పంపిణీచేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు నిరంతరం పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కోడలు లక్ష్మి, రమేష్, సోము, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా ఆనంద్ జన్మదిన వేడుకలు


ఆనంద్‌కు స్వీట్ తినిపిస్తున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: పట్టణంలోని తొమ్మిదో వార్డు తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి పొలిమేర ఆనంద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన వేడులకు స్థానిక శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ హాజరై కేకును కట్ చేసి ఆనంద్‌కు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్ర, మలసాల కుమార్‌రాజా, సిదిరెడ్డి శ్రీనివాసరావు, గోల్డ్ వాసు, రేఖా రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన వైజ్ఞానిక ప్రదర్శన



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 42 వార్డు మర్రిపాలెం వుడా లేవుట్ శివశివాని పాఠశాలలో సైన్స్ ఆర్ట్, క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా 1వ తరగతి నుండి 3వ తరగతి చదువుచున్న విద్యార్థిని, విద్యార్థుల తయారు చేసిన పలు నమూనాలను ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించారు. ముఖ్యంగా ఈ నమూనాల్లో సేవ్ ద గర్ల్, వైల్డ్, నదుల సంరక్షణ, మొబైల్ ఫోన్స్ వాడకంపై మానవులపై ఏర్పడుతున్న రేడియేషన్ ప్రభావం, వాటిపై తీసుకోవాలిసిన జాగ్రత్తలు స్మార్ట్‌సిటీ, స్వచ్ఛభారత్, యోగ నమూనా, తదితర అంశాలపై నమూనాలు తయారు చేసి వాటి గురించి వచ్చిన వారికి అంశాలపై విశదీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ నీరజ్ కుమార్ సంపతి మాట్లాడుతూ బాలబాలికల్లో ఉన్న నైపుణ్యతను ఎప్పటికప్పుడు వెలికితీసి వాటిని ఒక వేదికపై పెట్టడం చాలా ఆనందదాయకమన్నారు. సాంకేతిక అభివృద్ధిలో అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తున్న సహజ వనరులకు నష్టం ఆ రీతిలో సంభవిస్తుందని వనరుల సంరక్షణకు నడుం బిగించుకుంటే భవిష్యత్తు ఆరోగ్య గోచరమే అవుతుందని పేర్కొన్నారు. విజ్ఞాన శాస్త్రమే ఇందుకు పరిష్కారం చూపగలదని పేర్కొన్నారు. చిన్నారుల ఆలోచనా శైలి ప్రధానంగా ఈ దిశగానే సాగిందని అభివృద్ధితో పాటు సహజవనరుల సంరక్షణ పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారిస్తూ తమ నమూనాలను రూపొందించారని ఖర్చుతో బహుళ ప్రయోజన కార్యాన్ని యంత్రాలను తయారు చేసి మోడల్స్ పొందుపరిచారని స్వచ్ఛభారత్ సాకారానికి మరిన్ని మార్గాలను సూచించారని పేర్కొన్నారు. ప్రాంతీయ వైజ్ఞానిక ప్రదర్శనల్లో జయకేతనాన్ని ఎగరవేసిన రాష్ట్ర స్థాయిలోనూ ఇన్‌స్పైర్ చేస్తున్నారని వారి ఆలోచనా ప్రవంతికి ఆకృతులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారి విగ్రహావిష్కరణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: చినరామ యంగ్ టైగర్ గోవింద్ యూత్ వారి ప్రోత్సాహంతో పోతురాజు సిండికేట్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి వచ్చే నెల 21 వరకు శ్రీ నూకాంబిక అర్ధమండలి దీక్ష కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం గవరపాలెంలోని చినరామస్వామికోవెల వద్ద శ్రీ నూకాంబిక అమ్మవారి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 25వ తేదీ రాత్రి ఏడు గంటలకు చినరామ హరిభజన బృందం వారిచే భక్తి పాటల కార్యక్రమం నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు. 27న రాత్రి ఏడు గంటలకు నూకాంబిక భజన బృందం వారిచే భక్తి పాటల కార్యక్రమం, మార్చి 1న సాయంత్రం ఏడు గంటలకు గాయని గాయకులచే భక్తి పాటల కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. అదే విధంగా నాల్గో తేదీ ఉదయం వివేకానంద చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యక్యాంప్ డాక్టర్ కె. విష్ణుమూర్తి, డాక్టర్ కేవీ సత్యవతి, డాక్టర్ బుద్ద సురేష్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నామన్నారు. తొమ్మిదో తేదీ రాత్రి ఏడుగంటలకు దీపారాధన, 11న రాత్రి ఏడుగంటలకు సత్తెమ్మతల్లి మహిళా భక్తబృందంచే కోలాటం, భజన కార్యక్రమాలు, 13న అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజ, 15న ఘటాల ఊరేగింపు తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నామని నిర్వాహకులు చెప్పారు. కొత్త అమావాస్య సందర్భంగా 17న అమ్మవారికి మహా నైవేద్యం, ఉగాది సందర్భంగా 18న సామూహిక కుంకుమ పూజలు, 21న సాయంత్రం ఐదు గంటలకు అమ్మవారి అనుపు కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నామని పోతురాజు సిండికేట్ బృందం ప్రతినిధులు తెలిపారు.

ఈ నెల 24 నుంచి వచ్చే నెల 21 వరకు కొత్త అమావాస్య జాతరను పురస్కరించుకొని ప్రతిరోజు సాయంత్రం ఆరు గంటలకు మహిళలచే లలితా పారాయణం, ప్రతి నెల రెండో ఆదివారం ఉదయం నాలుగు గంటలకు శ్రీ నూకాంబిక అమ్మవారి నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించనున్నామని నిర్వాహకులు చెప్పారు.

చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేయాలి

ఏఐటీయూసీ నాయకులు వైఎన్ భద్రం, కోన లక్ష్మణ


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని ఏఐటీయూసీ నాయకులు వైఎన్ భద్రం, కోన లక్ష్మణ కోరారు. ఏపీ బిల్డింగ్ అండ్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో పట్టణంలోని కార్మికశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. భవన నిర్మాణ చట్టాన్ని అమలు చేయడంలో కార్మికశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరణం నాగమణి, కర్రి కళ్యాణి, కె. వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

వి-శాఖ ఉక్కులో నాట్య కదంబం


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

గాజువాక : న్యూస్‌లీడర్
భారతదేశ సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ కళాకారులను ప్రోత్సాహించేందుకు చేపట్టిన కార్యక్రమమే నాట్య కదంబం అని భారత్ ఆర్ట్ అకాడమి ప్రెసిడెంట్ లలితారావు, ఎబిసి ఫౌండేషన్ ప్రెసిడెంట్ కెవిర మణారావు, ఉక్కునగరం క్లబ్ కార్యదర్శి కెవి దుర్గారావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉక్కుక్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా కార్యక్రమాలకు సంబందించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 25వ తేదీన ఉక్కునగరం ఎంపిహాల్లో నాట్య కదంబం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నాట్యకదంబంలో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా 303 మంది కళాకారులు వస్తున్నారని తెలిపారు. క్లాసికల్ డ్యాన్స్, సెమి క్లాసికల్ డ్యాన్స్, జానపద నృత్యాలు వంటి అనేక రకాల సరికొత్త కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకూ కార్యక్రమం నిర్వమించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉక్కు సిఎండి పి మధుసూదన్, ఎయు వైస్ చాన్సలర్ జి. నాగేశ్వరరావు,ఆర్‌ఐఎన్‌ఎల్ పర్సనల్ డైరెక్టర్ కెసి దాస్‌తో పాటుగా వివిధ రంగాల్లో ఉన్న ప్రముఖులు పాల్గొంటున్నారని తెలిపారు. విశాఖ ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం రూప పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల పోరాటానికి

సీపీఎం సంపూర్ణ మద్దతు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పీస్‌రేట్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపియం విశాఖ జిల్లా కమిటీ సంపూర్ణ మద్ధతు తెలియజేస్తుంది. ఏళ్ళతరబడి విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. విధి నిర్వహణలో ప్రమాదశాత్తు మరణించినా, అంగవైకల్యం చెందినా సంబంధిత కార్మికులను, వారి కుటుంబాలను పట్టించుకొనే దిక్కులేని పరిస్థితి నెలకొన్నది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పీస్‌రేట్ విధానాన్ని రద్దుచేయాలని, థర్డ్‌పార్టీ విధానాన్ని రుద్దచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సిపియం విశాఖ జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో కార్మికులకు మద్ధతుగా పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

విభజన హామీలు అమలు చేయాలి

ఆమ్ ఆద్మీ నాయకులు


మహాత్మాగాంధీ విగ్రహం ముందు వినతిపత్రం పెడుతున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలను అమలు చేయాలని ఆమ్ ఆద్మీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ విగ్రహం ముందు వినతిపత్రం పెట్టారు. ఈ సందర్భంగా పార్టీ అనకాపల్లి కన్వీనర్ కొణతాల హరినాథబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయన్నారు. విశాఖ రైల్వేజోన్ విషయంలో కూడా రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మావూరి రవికుమార్, అడ్డబోయిన నారాయణరావు, ప్రజా సంఘాల నేతలు సూదికొండ మాణిక్యాలరావు, ఎండీ అబ్దుల్ రెహ్మాన్, కె.గంగరాజు, రామకృష్ణ, ఎం. వెంకటేశ్వరరావు, ఎ. ధర్మారావు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
ఆదివారం 25-2-2018

పెట్టుబడుల సదస్సుల వల్ల ఫలితం శూన్యం : సీపీఐ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుంచి పెట్టుబడుల సదస్సుల పేరుతో ప్రజాధనాన్ని వృద్ధా చేస్తున్నది. గత రెండేళ్ళలో భాగస్వాముల సదస్సులో 876 ఎంఓయులలో రూ.11లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్బాటపు ప్రకటనలు చేస్తున్నది. ఇటువంటి వట్టిమాటలు చెప్పి ప్రజలను మోసగించవద్దని కోరుతున్నాం.

లూలూ సంస్థ లీజును రద్దు చేయాలి సీపీఐ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ లూలూ అంతర్జాతీయ సంస్థకు విశాఖ బీచ్‌లో ఉన్న విలువైన 14ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కారుచౌకగా కట్టబెట్టడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మద్దిలపాలెం జోన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.ఆర్కేబీచ్‌లో నిత్యం ప్రజలతో రద్దీగా ఉంటుంది. బీచ్‌లో ఓపెన్ స్పేస్ అనేది చాలా అవసరం. భారీ కట్టడా లు వలన పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 5 కొండలను డీనోటిపై కింద ప్రతిపాదించింది. మరో 7కొండలను ఐటి, హోటల్స్, టూరిజం పేర ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టింది. ఇప్పటివరకు పెద్దఎత్తున రాజకీయ కుంభకోణాలు, భూ దోపిడీలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఈ భూ దోపిడీని తక్షణమే ఆపాలని, శంఖు స్థాపనను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.



నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్‌ఆర్ సీపీ ఎస్‌యూ నేతలు

వైఎస్‌ఆర్ సీపీ ఎస్‌యూ ఆధ్వర్యంలో ర్యాలీ

విశాఖపట్నంలో కన్వెన్షన్ పేరుతో లూలూ సంస్థకు లీజు ఇవ్వడాన్ని నిరశిస్తూ వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జి.వి.యం.సి. గాంధీబొమ్మ దగ్గర ఏర్పాటుచేసిన ధర్నా విజయవంతం కావాలనికోరుతూ వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీ వై.యస్.ఆర్. విగ్రహం నుండి ర్యాలీగా విద్యార్ధులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శి బి.మోహన్‌బాబు యువజన విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్ యాదవ్, వై.యస్.ఆర్. యూత్ విద్యార్ధి విభాగం జి.నాని, కళ్యాణ్, సాయిక్రిష్ణ, చిన్నబాబు, కార్తీక్, శ్రీకాంత్, మణి, వంశీ, బాలాజీ, చిన్న, ఉజ్వల్, జయ, అంజి కిరణ్, కాంతికిరణ్ మరియు అధిక సంఖ్యలో విద్యార్ధులో పాల్గొన్నారు.

లెప్రసీని పారద్రోలడానికి నడుం బిగించాలి

మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు

విజయనగరం, న్యూస్‌లీడర్ : లెప్రసీని సమాజం నుంచి శతశాతం పారద్రోలటానికి అందరూ నడుం బిగించాలని రాష్ట్ర గనులు, భూగర్భ శాఖామంత్రి ఆర్.వి. సుజయ్‌కృష్ణ రంగారావు పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం క్షేత్ర ప్రచార విభాగం, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో మిషన్ ఇంద్రధనస్, లెప్రసీ, టిబి నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు బొబ్బిలి పట్టణంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో మంత్రి లాంచనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుష్టువ్యాధి పట్ల ఉన్న అపోహలను తొలగించుకోవాలని అన్నారు. కుష్ఠు, టిబి వ్యాధులపై పూర్తి అవగాహన కలిగించటానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఈ వ్యాధులు రాకుండా ఉండేందుకు ముందస్తుగా ఏం చర్యలు తీసుకోవాలి, వ్యాధులు సోకిన తర్వాత నయం చేసే విధానాల గురించి మరింత విస్తృతమైన ప్రచారం చేయాలన్నారు. అనంతరం కళాభారతి ఆడిటోరియంలో జరిగిన అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ టిబి పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈ వ్యాధి పూర్తిగా నయం చేయగలిగే వ్యాధియని అన్నారు. జిల్లా లెప్రసీ అధికారి డా.రవికుమార్ మాట్లాడుతూ కుష్టువ్యాధి నివారణకు వివిధ శాఖల ఎన్‌జిఓల సహాయంతో తమ శాఖ కృషి చేస్తుందని పేర్కొన్నారు.


ర్యాలీని మాట్లాడుతున్న మంత్రి

అంగన్‌వాడీల అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఐల సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న కోమటి జయరామ్

అమరావతి: విశాఖ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న 50 అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిచేస్తామని ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ అరుణ్‌కుమార్‌తో జయరామ్ సమావేశమై అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధిపై చర్చించారు. ప్రవాసాంధ్రుల సౌజన్యంతో మొదటి విడతలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా అంగన్‌వాడీ వర్కర్లకు 5రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జయరామ్ వెల్లడించారు. విజయనగరం జిల్లాలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రవాసాంధ్రుల సహకారంతో అవసరమైన పరికరాలను సమకూర్చిన కేంద్రాలను ఈ నెల 25న ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాల అభివృద్ధికి ప్రవాసాంధ్రుల తరఫున సహకరిస్తామని కోమటి జయరామ్ తెలిపారు.

ప్రజాసేవలో చిరస్మరణీయుడు యర్రంనాయుడు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : ప్రజాసేవలో మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ కింజరాపు యర్రంనాయుడు చిరస్మరణీయుడుగా గుర్తింపు పొందారని రాష్ట్ర రవాణా బిసీ సంక్షేమ శాఖమంత్రి అచ్చెన్నాయుడు, ఇచ్ఛాపురం ఎంఎల్‌ఏ బెందాలం అశోక్ తదితరులు అన్నారు .స్వర్గీయ ఎర్రన్నాయుడు 61జయంతి సందర్భంగా నిమ్మాడలో ఆయన ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం యర్రన్న విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రంనాయుడు కుమారుడు శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎర్రన్న సతీమణి విజయకుమారి తదితర కుటుంబసభ్యులు నివాళులర్పించారు. కోటబొమ్మాళి మండల కేంద్రంలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు బోయిన రమేష్ అధ్వర్యంలో ఎర్రన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.


నివాళులర్పిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు కుటుంబసభ్యులు

అంతర్జాతీయ అవకాశాలే లక్ష్యంగా నైపుణ్యం పెంచుకోవాలి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రామ్మోహనరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అంతర్జాతీయ అవకాశాలే లక్ష్యంగా నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఏయూ మాజీ రిజిస్ట్రార్, ఆర్ట్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రామ్మోహనరావు అన్నారు. సమతా కళాశాలలో దిశ ఎంసీఎస్ మీట్-2018ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భారీ లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో నైపుణ్యం ఉంటే అంతర్జాతీ యంగా అవకాశాలు వుంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఆచార్య మురళీకృష్ణ ప్రిన్సిపాల్ విజయ రవీంద్రతో పాటు మీట్ కన్వీనర్ గంటా రమేష్, ఆచార్య సావిత్రి జయంత్, అధ్యాపకులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్‌ను ప్రజలు విశ్వసించరు : మంత్రి సుజయ్

బొబ్బిలి, న్యూస్‌లీడర్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు విశ్వసించరని భూగర్భ గనులశాఖ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు. శుక్రవారం బొబ్బిలిలో మీడియాతో ఆయన మాట్లాడుతూ కేవలం కేసుల మాఫీ కోసం జగన్ తాపత్రయ పడుతున్నారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం జగన్ పోరాడుతున్నారంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ప్రజల నమ్మకాన్ని పూర్తిగా జగన్ కోల్పోయారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థత, చిత్తశుద్ధిని ప్రజలు బలంగా నమ్ముతున్నారన్నారని, ప్రత్యేక హెూదా కంటే మెరుగైన



ప్యాకేజి అనాడు కేంద్రం అందిస్తామని చెప్పటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించారని వ్యాఖ్యానించారు. ప్రత్యేక హెూదా పొందుతున్న రాష్ట్రాలకు ప్రస్తుతం హెూదా కాలాన్ని కేంద్రం పెంచింది , అందుకే ప్రత్యేక హెూదా అంశం తెరపైకి వచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమని, కేంద్రంతో పోరాడి విభజన హామీలను సాధించుకుంటాం తెలిపారు. ప్రజా మద్దతుతో ముఖ్యమంత్రి చంద్రబాబు పోరాటం సాగిస్తున్నారని పేర్కొన్నారు.

విద్యాసదస్సు విజయవంతం చేయాలి

కోటబొమా న్యూస్‌లీడర్ : ఈ నెల 25వ తేదీ ఆదివారం జి. జగదాంలో జరుగు ఏపీటీఎఫ్ విద్యాసదస్సుకు నందిగాం, టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండాలాలకు సంబంధించిన ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఏపీటీఎఫ్ జిల్లా అకడమిక్ సెల్ కమిటీ మెంబర్ ఎల్. కరుణాకర్ శుక్రవారం పిలుపు నిచ్చారు. ఈ సమావేశానికి సామాజిక, ఆర్థిక, విద్యా విషయాలపై ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ నాయకుల ఎం.వి. కృష్ణయ్య, ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండురంగ వర ప్రసాద్ హాజరవుతాయరని, సిపిఎస్ విధానం రద్దు, పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలన్నింటిని పరిష్కరించాలని ఈ సదస్సు ద్వారా ప్రభుత్వానికి నివేదించవచ్చునన్నారు. కావున ఉపాధ్యాయులందరు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఇయనతో పాటు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రమణమూర్తి, మండల అధ్యక్ష కార్యదర్శి హెచ్.శివప్రసాద్, చల్ల కేశవరావులు ఉన్నారు.

సీఎంకు అరుదైన జ్ఞాపిక


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వారు అరుదైన జ్ఞాపకాలు గుర్తుకుతెచ్చారు. 1968లో తిరుపతిలోని టీపీపీఎం స్కూలు చదువుకున్నప్పటి ఛాయచిత్రాల జ్ఞాపికను సచివాలయంలో చంద్రబాబు అందుకున్నారు. సచివాలయంలో సీఎంను కలిసిన మిస్డ్ కాల్, ఎలైడ్ ప్రాజెక్ట్స్ సంస్థ వ్యవస్థాపకుడు కిశోర్ శ్రీరామ్ భట్ల ఈ అరుదైన మెమెుంటోను ఆయనకు అందజేశారు. ఈ మెమెుంటోలో తాను చదువుకున్నప్పటి ఛాయచిత్రాలను చూసిన చంద్రబాబు మురిసిపోయారు. అప్పటి జ్ఞాపకాలు గుర్తుతెచ్చుకున్నారు. తనకు ఈ బహుమతి ఎంతో ప్రత్యేకమని సీఎం ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన క్యాలెండర్‌ను చంద్రబాబు ఆవిష్కరించారు. ముఖ్యమంత్రిని కలిసినవారిలో శేషాచలపతి వేల్పుల, బి.చంద్రశేఖర్, గిరిధర్ ఆలూరి, బి.రాజశేఖర్, శిరందాసు నాగార్జున తదితరులు ఉన్నారు.

కనెక్షన్లు తొలగింపుపై సిబ్బందిని నిలదీసిన మహిళలు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : గడువులోగా విద్యుత్ బిల్లులు చెల్లించకుంటే ఎలాంటి ముందస్తు నోటీస్ లేకుండానే విద్యుత్ కనక్షన్లు తొగిస్తామని స్థానిక ఏఈ ఎం. చంద్రశేఖరావు విద్యుత్‌శాఖ కార్యాలయంలో విద్యుత్ వినియో గారులతో అన్నారు. విద్యుత్ వినియోగదారులు ఇంట్లో లేని సమయంలో వచ్చి విద్యుత్ మీటరు వద్ద తమ కనక్షన్లు తొలగించారని, తీరా రాత్రికి ఇంటికి వచ్చే సమయా నికి ఇంటికి కరంట్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామన్నారు. ప్రస్తుతం బ్యాంకుల వద్ద డబ్బులేకపోవడం, విద్యుత్‌శాఖ కార్యాలయంలో స్వైపింగ్ మిషన్‌లేకపోవడంతో డబ్బులకు ఇబ్బందులుగా ఉండటంతో ఒక్క 10 రోజులు లేటు అయితే ఇలా కరంట్ కట్ చేస్తారా అని గ్రామంలో పలువురు విద్యుత్ వినియోగదారులు ఏఈని నిలదీశారు. రూ. 100 బిల్లుకు ఒక్క రోజులు లేటుగా కట్టిన రూ. 100లు అధనంగా తీసుకు న్నప్పుడు అలా విద్యుత్ కట్‌చేయుటం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల విద్యుత్ బిల్లులు కట్టినప్పుడు ఒక్క పది రోజులు కనీసం సమాచారం ఇవ్వకుండా తొలగించటం అన్యాయమని, దీని పై అడిగితే బొట్టు పెట్టి చెప్పడం కుదరదని ఏఈ అనడం మరి దారుణంగా ఉందని వారు వాపోయారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయు డుని కలిసి విద్యుత్ అధికారులుపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు.


విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందిని నిలదీస్తున్న మహిళ

ఘనంగా ధ్వజ స్తంబం ప్రతిష్ఠాపన



టెక్కలి లీడర్ న్యూస్‌టుడే: స్థానిక టెక్కలి చేరి వీధిలో రామలింశ్వర స్వామి వారి ఆలయం జీర్ణోదరణ, ఉపలయ, నవగ్రహ, శిఖర, మూర్తి, ధ్వజ స్తంభ యంత్ర ప్రతిష్ఠ మహాత్యాలు శనివారం నుంచి సోమవారం వరకు వివిధ కార్యక్రమలు స్వామి వారిని భాజా భజంత్రీలతో ఘనంగా ఊరేగించారు ఈకార్యక్రమంలో పలువురు భక్తులు, భారీగా తరలివచ్చారు,

సంతాన లక్ష్మికి పంచామృతాభిషేకాలు

విజయనగరం : ప్రముఖ భారతీయ తత్వదర్శ నకేంద్రం శ్రీక్షేత్రమ్‌లో గల అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సంతాన లక్ష్మికి ఎంచామృ తాభిషే కాలు నిర్వహిం దార దేవాల యం ప్రధాన అర్చకులు అంపోలు నరసింహాచార్యులు ఆ ధ్వ ర్యంలో చామర్తి రమేష్ తదితరులు వేద మంత్రాల నడుమ సంతానలక్ష్మికి స్నపనము, అభిషేకము, అర్చన నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.



ఎనెబిలింగ్ ఎంటర్ ప్రెన్యూవల్ స్కిల్‌సెట్‌పై ఎంవిజిఆర్‌లో అవగాహనా సదస్సు

విజయనగరం, న్యూస్‌లీడర్ : మహారాజా విజయరామ సాంకేతిక స్వయం ప్రతిపత్తి కళాశాలలో ఈనెల 19 నుంచి 23 వరకు ఎనేబిలింగ్ ఎంటర్ ప్రెన్యూవల్ స్కిల్‌సెట్ అనే అంశంపై ఐదు రోజుల వర్కుషాపు జరిగింది. ఈ అవగాహన వర్క్‌షాపు ముగింపు సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పూసపాటిరేగ మండలం వ్యవసాయాధికారి ఎ.శ్రీనివాస్, మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం, వ్యవసాయోత్పత్తులను వ్యాపారాలకు ఉపయోగించు పద్దతులను సోదాహరణంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.కె.ఎల్. రాజు యాంత్రిక వ్యవసాయం అభివృద్ధి చెందుతున్న ఇతర వ్యాపార అంశాలను, అంకుర సంస్థలు, వ్యక్తిగత అభివృద్ధి, సాంఘిక, జాతీయ అభివృద్ధి గురించి మాట్లాడారు.

మెగా రక్తదాన విశేష శిబిరం

సాలూరు, న్యూస్‌లీడర్ : పట్టణంలో రోటరీ క్లబ్, సాలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించే బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో గోదాము ప్రారంభం

సాలూరు న్యూస్‌లీడర్ : పట్టణంలో గల వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో కొత్తగా నిర్మించిన గోదామును గనుల శాఖా మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పిన్నింటి ఈశ్వరావు డైరెక్టర్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగువారి ఆత్మగౌరవాన్ని సీఎం నిలబెట్టాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : తెలుగుజాతి, ఆత్మగౌరవం చంద్రబాబు నిలబెట్టాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. కొంతమంది బిజెపి నాయకులు తెలుగుజాతి ఆత్మగౌరవం మంట గలుపుతున్నారని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అఖిల సంఘాలతో త్వరలో భేటీ అయి ప్రత్యేక హోదా కోసం కేంద్రం మెడలు వంచాలని తెలుగుశక్తి అధ్యక్షులు బి.వి.రామ్ డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ బిజెపిని విడనాడాలని అలాగే చంద్రబాబు మోడీపై తిరుగుబాటు చేసి తెలుగుజాతి ఆత్మగౌరవం నిలబెట్టాలి.



విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

వేపాడ , న్యూస్‌లీడర్ : మండలంలోని ఆతవ ప్రాథమిక పాఠ శాలలో చదువుకుంటున్న 30 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత నెక్కల ఈశ్వరరావు ఏక రూపదుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత నె క్కల ఈశ్వరరావు మాట్లాడుతూ అలాగే పాఠశాలకు సంబంధించి ఏ అవసరం వచ్చినా గ్రామ పౌరుడిగా తనవంతు సహకార మందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొట్యాడ సురేష్, కె. సూర్య నారాయణ, గ్రామపెద్దలు పుట్టా రాజు, విద్యార్థులు, వారితల్లిదండ్రులు పాల్గొన్నారు.



వైభవంగా ప్రపంచ ఇంద్రజాల దినోత్సవం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ఇండియన్ మ్యాజిక్ అకాడెమీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆస్కార్ ఆఫ్ మ్యాజిక్ ('మెర్లిన్) అవార్డు గ్రహీత డాక్టర్ బీఎస్ రెడ్డి సారథ్యంలో గురువారం సాయంత్రం ద్వారకానగర్‌లోని విశాఖ పౌర గ్రంథాలయంలో ప్రపంచ ఇంద్రజాలికుల దినోత్సవం ఘనంగా జరిగింది. నగరానికి చెందిన పలువురు మెజీషియన్లు ప్రదర్శించిన మ్యాజిక్ అంశాలు ప్రేక్షకుల్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి.ప్రపంచ ఇంద్రజాల దినోత్సవం సందర్భంగా ఏటా నిష్ణాతులకిచ్చే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ మ్యాజిక్ అకాడెమీ 'జీవన సాఫల్య పురస్కారం-2018' రాజమండ్రి డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) ఎస్. మనోహర రావుకు ఇండియన్ మ్యాజిక్ అకాడెమీ(ఐఎంఏ) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.ఎస్. రెడ్డి, ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఉప కులపతి ఆచార్య గొల్లపల్లి నాగేశ్వర రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి పూర్వపు సభ్యులు ఏవీపీఎస్‌ఎస్ మూర్తి (బాదంగీర్ సాయి) తదితరుల చేతుల మీదుగా అందజేశారు. తాను పోలీసు శాఖలో ఉన్నత ఉద్యోగం చేస్తూ మ్యాజిక్‌లో గిన్నిస్ రికార్డు సాధించడమేకాకుండా వివిధ చిట్కాలను కనుగొని ప్రాచుర్యంలోకి తీసుకురావడంలో తోడ్పడిన కుటుంబ సభ్యులకు, ప్రతిష్ఠాత్మక ఈ పురస్కారాన్నిచ్చి బాధ్యతలు మరింత పెంచిన ఇండియన్ మ్యాజిక్ అకాడెమీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రేమసమాజంలో

ప్రేమ సమాజంలో ఇంద్రజాల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాలాది విజయ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఏయూ మాజిక్ టీచర్ శాంతిశ్రీ పాల్గొన్న కార్యక్రమంలో 20మంది మెజీషియన్లు పాల్గొన్నారు. తమ ఇంద్రజాల కళను ప్రదర్శించి ఆహూతలను అబ్బురపరిచారు.




మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలి : ఐద్వా

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మార్చి 8, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వర్కింగ్ ఉమెన్ కో ఆర్డినేషన్ కమిటీ, యస్‌యఫ్‌ఐ, ఐద్వా, యన్‌యస్‌యస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సదస్సు జరిగింది. యన్‌యన్‌యస్ యూనిట్ పీఓలు డాక్టర్ గీతాంజలి, యస్‌వియస్. ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఐద్వా నగర కార్యదర్శి ఆర్. యస్. మాధవి, యస్‌యఫ్‌ఐ రాష్ట్ర నాయకురాలు యల్‌వి. చిన్నారి, వర్కింగ్ వుమెన్ నగర నాయకులు లక్ష్మీకాంతంలు మాట్లాడుతూ సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలకు అన్నిరంగాలలో సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాల పైన ఉన్నదని, మగవారితో పాటు మహిళలు కూడా తమ శ్రమ, సామర్థ్యాలతో దేశ అభివృద్ధికోసం కృషి చేస్తున్నా నేటికీ మహిళలపై వివక్షత కొనసాగుతున్నదని, మహిళలపై రోజురోజుకూ పెరుగుతున్న వేధింపులు, అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయాలంటే చట్టాలను పటిష్టంగా అమలు పరచాలను అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా వర్కింగ్ ఉమెన్ కో ఆర్డినేషన్ కమిటీ, యస్‌యఫ్‌ఐ, ఐద్వా విద్యార్థినులకు పలు అంశాలపై వ్యాస రచన, వక్తృత్వం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విజేతలైన టి. ఉదయ లక్ష్మి, పి. మనీషా, కె. జ్యోతి, యమ్. తులేంద్ర బాయ్, సాయి సౌమ్య, కె. ఇందుమతిలకు మరియు పాల్గొన్నవారందరికీ బహుమతులు అందజేసారు



భారతీయ మీడియా అంటే చాలా ఇష్టం

జూనియర్ ట్రంప్



ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు ట్రంప్ జూనియర్ భారత మీడియాపై ప్రశంసలు కురిపించారు. గ్లోబల్ బిజినెస్ సదస్సులో మాట్లాడిన ఆయన తనకు భారత మీడియా అంటే చాలా ఇష్టమని చెప్పారు. అమెరికా మీడియాతో పోలిస్తే ఇక్కడి మీడియా చాలా బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అధ్యక్షుడు ట్రంప్ తరచూ అక్కడి మీడియాపై తీవ్ర విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. భారత చరిత్రలో.. ఐ లవ్ ఇండియన్ మీడియా అని చెప్పిన తొలి వ్యక్తి తానేనని చెప్పుకొచ్చారు. అమెరికా మీడియాను దూకుడు కలిగిన, భయంకరమైన మీడియాగా.. భారత మీడియాను సున్నితమైన, చక్కని మీడియాగా అభివర్ణించారు. భారతీయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ముఖాలు చిరునవ్వుతోనే ఉంటాయని జూనియర్ ట్రంప్ అన్నారు. తాను భారత్‌కు రావడం మొదటిసారి కాదని, గత పదేళ్ల లో భారత్ సందర్శిస్తూనే ఉన్నానని తెలిపారు. దీన్ని బట్టి తాము భారత్‌కు ఇస్తున్న ప్రాధాన్యత అర్థం చేసు కోవచ్చున్నారు. రాజకీయాలపై మాట్లాడదానికి నిరాకరించారు. తాను వ్యాపారవేత్తగా ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. భారత్‌లో వ్యాపార అవకాశాలు బాగా పెరిగాయని, ఇక్కడ పెట్టుబడులు అధికంగా పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నామని చెప్పారు.

మోదీ వాచీల కలెక్షన్ చూస్తే..



ముంబై: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో రూ.11,400 కోట్ల కుంభకోణం కేసు దర్యాప్తులో వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి చెందిన విలువైన ఆస్తులను, ఇతర సామగ్రిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ స్వాధీనం చేసుకుంటోంది. అయితే ఈ మెగా స్కాంలో ప్రధాన నిందితుడు మోదీ భారీ ఎత్తున సేకరిం చిన విదేశీ గడియారాలను చూసి ఈడీ అధికారులే విస్తు పోయారు. వీటి తోపాటు రూ.30కోట్ల మిగు లు ఉన్న బ్యాంకు ఖాతాలను, రూ.13.86కోట్ల విలువైన షేర్లను సీజ్ చేసిం ది. తాజా సోదాల్లో పెద్ద మొత్తంలో విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న కళ్లు చెదిరే గడియారాలను అధికారులు స్వాధీనం చేసుకున్నా రు.176 స్టీల్ అల్మరాలు, 158 పెద్ద బాక్సులు 60 ప్లాస్టిక్ కంటైనర్లలో ఖరీ దైన విదేశీ వాచీలను సీజ్ చేశామని అధికారులు తెలిపారు. కాగా ఒక్క గురువారం నాటి సోదాల్లోనే రూ.100కోట్ల ఆస్తిని స్తంభింప చేసినట్లు అధికారులు ప్రకటించారు. వీటిలో మోదీకి చెందిన రోల్స్ రాయిస్, పోర్షే, బెంజ్ సహా తొమ్మిది లగ్జరీ కార్లు , షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ ఉన్నసంగతి తెలిసిందే.

రాహుల్‌పై హార్ధిక్ పటేల్ సంచలన వ్యాఖ్యలు



ముంబై : కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై పటీదార్ ఉద్యమ నేత హార్దిక్ పటేల్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. తన దృష్టిలో రాహుల్ నాయకుడే కాదని తెలిపాడు. అదే సమయంలో రాహుల్ సోదరి ప్రియాంక వాద్రాను క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలంటూ హార్దిక్ ఆహ్వానిస్తున్నాడు. ఓ వ్యక్తిగా మాత్రమే రాహుల్ గాంధీ నాకు ఇష్టం. అంతేగానీ ఓ నేతగా ఆయన్ని నేనెప్పుడూ చూడలేదు. అలాగే ఆయన చెప్పేవి పాటించడానికి ఆయనేం నాకు అధిష్ఠానం కూడా కాదు. కానీ, అదే కుటుంబానికి చెందిన ప్రియాంక వాద్రా రాజకీయాల్లోకి రావాలని ఆశిస్తున్నా. ఎందుకంటే ఆమెలో నాయకత్వ లక్షణాలు పరిపూర్ణంగా ఉన్నాయని నా అభిప్రాయం' అని శుక్రవారం ముంబైలో ఓ కార్యక్రమానికి హాజరైన హార్దిక్ పేర్కొన్నాడు.ఇక 2019 ఎన్నికల్లో పటీదార్ అనమత్ ఆందోళన్ సమితి(పీఏఏఎస్) తరఫున పోటీ చేయబోనని హార్దిక్ స్పష్టం చేశాడు. తాజాగా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో హార్దిక్ పోటీ చేయలేదు. 24 ఏళ్ల హార్దిక్‌కు వయోపరిమితి(పోటీ చేయాలంటే 25 ఏళ్లు ఉండాలి) కారణంగానే దూరంగా ఉన్నాడని.. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తాడంటూ కథనాలు వెలువడ్డాయి. దీనిపై స్పందించిన హార్దిక్ ఎన్నికల్లో పోటీ చేయాలంటే తననెవరూ అడ్డుకోలేరని చెబుతూ.. ఎన్నికల్లో పోటీ చేయబోనని తెలిపాడు.

భద్రకాళి ఆలయంలో
అమ్రపాలి దంపతులు



వరంగల్ : జిల్లా కలెక్టర్ అమ్రపాలి దంపతులు శుక్రవారం భద్రకాళి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి నూతన వధూవరులు, కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు అమ్రపాలి దంపతులకు ఆలయ పండితులు వేదమంత్రోచ్ఛరణలతో స్వాగతం పలికారు. కాగా ఈ నెల 18 జమ్ములో ఐపీఎస్ అధికారి సమీర్ శర్మతో అమ్రపాలి వివాహం జరిగిన విషయం తెలిసిందే. వివాహం అనంతరం అమ్రపాలి దంపతులు నిన్న (గురువారం) వరంగల్ విచ్చేశారు. శుక్రవారం సాయంత్రం వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రముఖులకు వివాహ విందు ఏర్పాటు చేశారు.

సీఎంపై రేప్ ఆరోపణలు

మీడియా ముందుకు బాధితురాలు



ఇటానగర్ : అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ తనపై అత్యాచారం చేశాడంటూ ఓ మహిళ చేస్తున్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. 10 ఏళ్ల క్రితం పెమా, మరికొందరు తనపై గ్యాంగ్ రేప్ చేశారంటూ ఆరోపిస్తోంది. పోలీసులు, జాతీయ మహిళా కమిషన్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవటంతో తగిన ఆధారాలతో మీడియా ముందుకు వచ్చేందుకు ఆమె సిద్ధపడింది. కాగా, తనపై ఆ మహిళ చేస్తున్న ఆరోపణలను ఖండూ తీవ్రంగా ఖండించారు. దీని వెనుక రాజకీయ కుట్ర ఉందని.. అనవసరమైన ఆరోపణలతో తనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పరువు నష్టం దావా వేసినట్లు ఆయన తెలిపారు. ఇదంతా ప్రతిపక్షాల కుట్రేనని, దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాయంటూ బీజేపీ మండిపడింది. మరోవైపు ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఈ ఘటనపై స్పందించింది. ఆ ఫిర్యాదు వెనుక దురుద్దేశం, ఉండి ఉండొచ్చన్న అభిప్రాయం వ్యక్తం చేస్తూ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. విషయంలోకి వెళ్తే... 2008 జులైలో పేమా, మరో ముగ్గురు వ్యక్తులు తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు ఆమె చెబుతోంది. అయితే, ఆ సమయంలో తాను స్పృహలో లేనని, ఘటనపై ఎంత మందికి విన్నవించినా ప్రయోజనం లేకపోయిందని ఆమె తెలిపింది. ఘటన జరిగిన 7 ఏళ్ల తర్వాత అంటే 2015లో (సరిగ్గా ఖండూ ముఖ్యమంత్రి పదవి చేపట్టడానికి కొద్ది నెలల ముందు) ఆమె ఇటానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో అదంతా ఉత్తదేనని తేల్చారు. తాజాగా ఓ న్యాయవాది సాయంతో ఆమె జాతీయ మహిళా సంఘాన్ని ఆశ్రయించారు. కానీ, ఎన్‌డబ్ల్యూసీ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఆమె ఫిర్యాదు చేసిన రోజే (ఫిబ్రవరి 20) ప్రధాని మోదీ రాష్ట్రంలో పర్యటించారు. దీంతో ఈ అంశం దేశవ్యాప్త చర్చకు దారితీసింది. 'ముఖ్యమంత్రి నాపై అత్యాచారం చేశాడంటే ప్రజలు కానీ, పోలీసులు కానీ నమ్మడం లేదు. నాపై అత్యాచారం జరిగినప్పుడు ఆయన(పెమా ఖండూ) సీఎం పదవిలో లేడు, ఇప్పుడు ఆయన ముఖ్యమంత్రి అయ్యేసరికి నా మాటలు ఎవ్వరూ నమ్మడం లేదు' అని ఆమె వాపోతోంది. ఏడాది కాలంగా తనను చంపుతామంటూ బెదిరింపులు కూడా వస్తున్నాయని ఆమె వివరించింది.

మైన్స్ మాయగాడి స్పీడుకు బ్రేక్

(మొదటిపేజీ తరువాయి)

లీడర్ ఎప్పుడో వెలుగులోనికి తీసుకొచ్చింది. ఇప్పుడు అది అక్షర సత్యమయింది. పరవాడ మండలం రావాడలో ఒక క్వారీ మంజూరుకు సర్వే చేసేందుకు గాను రూ.50 వేలు లంచం తీసుకుంటూ మురళికృష్ణ ఏసీబీకి పట్టుబడిన సంగతి విధితమే. అయితే అతడి అవినీతి బాగోతంలో ఇది ఒక చిన్న అధ్యాయం మాత్రమే అని చెప్పుకోకతప్పదు. విశాఖ మైన్స్ ఏడీ కార్యాలయం మొత్తం మురళికృష్ణ లేదా అతని బినామీ అప్పారావు కనుసన్నల్లోనే కదులుతుంది. సర్వేయరుగా ఉన్న అతడు ఏకంగా అసిస్టెంట్ డైరెక్టర్‌నే చెప్పుచేతల్లో పెట్టుకున్నాడు. అంతేనా అతడు రోడ్డు మీద పనులు చక్కబెడుతున్న సమయంలో కూడా కార్యాలయంలో చీమ చిట్టుక్కుమన్నా తెలిసిపోయేలా అప్పారావును కాపలా పెడతాడు. తుమ్మపాల గ్రామానికి చెందిన ఈ అప్పారావు ఒకప్పుడు అప్పులపాలయ్యాడు. ఇప్పుడు చూస్తే నోట్ల రద్దు తర్వాత సైతం 18లక్షల రూపాయల లైసెన్సు ఫీజును మైనింగ్ శాఖకు చెల్లించిన ఘనుడు. తెరపైన ఉండేది అప్పారావే అయినా తెరవెనుక నడిపించేది మురళి. నిజానికి చెప్పుకుంటే అతడి దనదాహం ముందు 50వేలు, లక్ష రూపాయలు ఏ మూలకు రావు. ఎందుకంటే ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ నిబంధనలకు విరుద్ధంగా క్వారీలనే నడిపించే వ్యక్తి అతను. కార్యాలయానికైనా రాని రోజు ఉంటుందేమో గానీ క్వారీకి వెళ్లని రోజంటూ ఉండదు. సబ్బవరం మండలం ఎరుకునాయుడుపాలెం గ్రామంలో అప్పారావు పేరు మీద మంజూరు చేయించుకుని మురళి నడుపుతున్న విషయాన్ని 'లీడర్' ఎప్పుడో బయటపెట్టింది. అదే గ్రామంలో మరో 30 హెక్టార్ల క్వారీని ఒక మహిళ పేరు మీద మంజూరు చేయించి మూడు కోట్ల రూపాయలకు వేరొక వ్యక్తికి విక్రయించాడు. మైన్స్ శాఖలో చేస్తున్న ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా గనుల వ్యాపారం చేస్తున్నాడీ ఘనుడు. మైన్స్ అధికారులు కూడా ప్రలోభాలకు తలొగ్గి మురళికృష్ణ చెప్పినట్టు చేయడంతో అతడి ఆగడాలకు అడ్డుఅదుపు లేకుండా పోయింది. ఇప్పుడు నీలకంఠరావు అనే వ్యక్తి ఏసీబీకి పట్టించడంతో అతడి అవినీతి బాగోతం బయటకు రావడంతో పాటుగా మైన్స్ శాఖలో అడ్డగోలుగా వ్యవహరించే వ్యక్తికి తాత్కాలికంగా కళ్లెం వేసినట్టు కూడా అయింది.

పరారీలో అప్పారావు...

సర్వేయరు మురళికృష్ణకు బినామీగా వ్యవహరించిన అప్పారావు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. సర్వేయరుకు సంబంధించిన ప్రతి అవినీతి భోగట్టా అప్పారావుకు తెలియకుండా ఉండదనే ప్రచారం ఉంది. అతడి వద్ద కీలకమైన సాక్ష్యాలు దొరుకుతాయని ఏసీబీ అధికారులు విశ్వసిస్తున్నారు.అయితే సర్వేయరు ఇంటిలో సోదాలు జరుగుతున్నాయని తెలియగానే అప్పారావు ఊరు విడిచి ఉడాయించాడు. పీకల్లోతు అప్పుల్లో ఉన్నప్పుడే ఊరు విడిచి పారిపోలేదు.అలాంటిది ఇప్పుడు సర్వేయరుపై దాడుల నేపథ్యంలో కనిపించకుండా పోయాడంటే అతని వద్ద విషయం గట్టిగానే ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం అతడిని పట్టుకునే పనిలో ఉన్నారు.

ఎయిర్ కనెక్టివిటీతో వాణిజ్య అభివృద్ధి



విశాఖపట్నం, న్యూస్ లీడర్ : వాణిజ్యాన్ని మెరుగు పరిచేందుకు విశాఖపట్నం ,థా య్లాండ్ మధ్య ఎయిర్ కనెక్టివిటీ అవసరం వుందని విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ కృష్ణబాబు అన్నారు. విశాఖ పట్నం పోర్టు లాజి స్టికల్గా దగ్గరగా ఉన్నం దున అభివృద్ధి చెందుతున్న వాణిజ్యం కోసం థాయ్లాండ్లో పోర్ట్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ కృష్ణబాబు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ట్రేడ్ నెగోషియేషన్స్ డిపార్ట్మెంట్, మిస్టర్ యోథిన్ దుమ్మొర్నాస్వనిత్, అధ్యక్షుడు థాయిలాండ్ థాయ్ల ప్రతినిధి బృందం మాట్లాడుతూ బ్రీఫింగ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు, కార్గో, ఆధునీకరణ , యాంత్రీకరణ, కవర్ నిల్వ సౌకర్యాలు, సౌర శక్తి, పారిశ్రామిక ప్రయో జనం కోసం నీటి చికిత్స, పెట్టుబడుల సామర్థ్యం , దిగు మతులను అన్వేషన ఎగుమ తి మెరుగుదలతో పాటు విశాఖపట్నం నౌకా శ్రయం ద్వారా భారతదేశం థాయ్లాండ్ దేశాల మధ్య వ్యాపార సంబంధాలు కలిగి ఉండటం లాంటి ప్రయోజనాలు కూడా ఉన్నాయి. చర్చించారు. మార్గాలు,మార్గాలను వేగవంతం చేయడం,రాబోయే రోజులలో మంచి వ్యాపార అవకాశాలను అన్వేషించే అవకాశాలను అధ్యయనంపై పోర్టు పరిణామాలను కొనసాగిస్తుందన్నారు ఈ సమావేశంలో పి.ఎల్. కరాల్ జన రల్ రాయల్ థాయ్ కాన్సులేట్-జనరల్, చెన్నై, భారతదేశం నుండి డెలిగే షన్, చాంబర్ ఆఫ్ కామర్స్, స్టీవరేస్, పిపిపి ఆపరేటర్స్ తదితరులు పాల్గొ న్నారు.

బొండా ఉమాకు చుక్కెదురు

విజయవాడ: విజయవాడకు చెందిన తెలుగు దేశంపార్టీ శాసనసభ్యుడు బొండా ఉమా మహేశ్వరరావుకు చుక్కెదురయింది. బొం డా ఉమాపై భూ కబ్జాల ఆరోపణలను జిల్లా కలెక్టర్ సూమోటాగా విచారణ చేపట్టారు. స్వాతంత్ర్య సమరయోధుడికి గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూమిని బొండా అక్రమంగా సొంతం చేసుకున్నారన్న అంశంలో ఈ విచారణ జరుగుతున్నది. భూమిపై అప్పు ఇప్పిస్తానని చెప్పి రిజిస్ట్రార్ కార్యాలయానికి తీసుకెళ్లి సంతకాలు చేయించుకున్నారని, తర్వా త భూ యజమానికి అనుమానం వచ్చి ఆరాతీస్తే తన భార్య పేరుపై మొత్తం భూమిని బొండా రా యించేసుకుని రిజిస్టర్ చేయించు కున్నారనేది ఆరోపణ. దీంతో భూయజమానులు విజయ వాడ పోలీసు కమీషనర్‌కే కాకుండా సిఐడికి కూడా ఫిర్యాదు చేశారు. ఈ విషయం వెలుగు చూడటంతో మీడియాలో బాగా ప్రచారమ యింది. ప్రభుత్వం సిఐడి విచారణకు ఆదేశించింది. విచారణలో జరిపిన పోలీసులు బొండా ఉమ భార్య సుజాతతో పాటు మరి కొందరిపై కేసు నమోదు చేశారు. ఇపుడా కేసుపైనే జిల్లా కలెక్టర్ సూమోటాగా విచారణ మొదలుపెట్టారు. శనివా రం మధ్యాహ్నం బొండా ఉమ, భా ర్యతో పాటు బాధితులు కూడా విచారణకు హాజర వ్వాలని నోటీసులు ఇద్చారు. ఆర్డీవో విచా రణ చేస్తారు. గతఏడాది విజయ వా డలో ట్రాన్స్ పోర్టు కమిషనర్‌పై ఎమ్మెల్యే బొండా ఉమా, ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కలిసి దౌర్జన్యానికి పాల్పడిన సంఘటన కూడా తీవ్రదుమారం లేపింది. ఇప్పుడు ఈ భూకబ్జాకు సంబంధించి ఆరోపణ ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగు తమ్ముళ్లను కలవరానికి గురిచేస్తున్నది.

రాజ్యసభ ఎన్నికల్లో వైసీపీకి ఒకటి కన్ఫామ్..?

(మొదటిపేజీ తరువాయి)

రాజీనామాకు సిద్ధం అంటూ ప్రకటించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో రాజ్యసభ ఎన్నికలు వస్తున్నాయి. మార్చిలో మూడుస్థానాల్లో రాజ్యసభ ఎన్నికలు జరగటానికి రంగం సిద్ధమైంది. నామినేషన్లు వేయటానికి చివరి తేది మార్చి 12. నామినేషన్ల పరిశీలన 13. మార్చి 23వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం ఏపి నుంచి రాజ్యసభకు చిరంజీవి, రేణుకా చౌదరి, సిఎం రమేష్ పదవీ కాలం ఏప్రిల్ 2తో ముగుస్తోంది. కాబట్టి కొత్తగా ముగ్గురు అభ్యర్థులు ఎంపికవ్వాలి. ప్రస్తుత ఎంఎల్‌ఏల లెక్కల ప్రకారం మూడు స్థానాల్లో టిడిపికి 2, వైసిపికి ఒక స్థానం దక్కే అవకాశం ఉంది. మొత్తం మూడు స్థానాలను గెలుచుకుని జగన్మోహన్ రెడ్డికి షాక్ ఇవ్వాలని చంద్రబాబు ఎత్తులు వేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం 175 ఎమ్మెల్యేల్లో టిడిపికి 103 మంది ఉన్నారు. ఒక రాజ్యసభ స్థానానికి 44 ఓట్లు అవసరం. దాని ప్రకారం టిడిపికి ఉన్న బలాన్ని చూస్తే 88 ఎంఎల్‌ఏలకు 2 స్థానాలు దక్కుతాయి. వైసీపీ తరపున గెలిచిన 67 మంది శాసనసభ్యుల్లో 23 మంది ఫిరాయించారు. కాబట్టి ప్రస్తుతమున్న 44 మంది ఎంఎల్‌ఏలతో ఒక స్థానం దక్కుతుంది. టిడిపికున్న బలం ప్రకారం 88 మంది ఎంఎల్‌ఏల ఓట్లు పోను ఇంకా 15 ఎంఎల్‌ఏల ఓట్లు అదనంగా ఉన్నాయి. టిడిపికి మిగిలే 15 ఓట్లు కాకుండా మిత్రపక్షం బిజెపికి నాలుగు, ఇద్దరు స్వతంత్రులు, 22 మంది ఫిరాయింపు ఎంఎల్‌ఏలు కలిపి 43 మంది ఎంఎల్‌ఏల బలం ఉంటుంది. అదనంగా ఒక్క ఓటు తెచ్చుకోగలిగితే మూడో స్థానాన్ని కూడా టిడిపి దక్కించుకోగలదు. ఆ ఒక్క ఓటు తెచ్చుకోవటమంటే మళ్ళీ ఫిరాయింపు జరగాలి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఎన్నికలకు టీడీపీకి బీజేపీ కలిసివస్తుందా..? అనేది కూడా సందేహమే..? దీంతో రాజ్యసభ ఎన్నికలు ఉత్కంఠకు దారితీస్తోంది. కేంద్ర బడ్జెట్ తరువాత బీజేపీతో వస్తోన్న పొరపొచ్చాలు ప్రతిపక్షానికి కలిసివస్తోంది. వైసీపీ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా నెల్లూరు జిల్లాకు చెందిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని జగన్ ప్రకటించారు. టీడీపీ తరఫున పలువురు పోటీ పడుతున్నారు. లోక్ సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ పేరు తాజాగా వినిపిస్తోంది. అదే సమయంలో సీనియర్ నేత యనమల రామకృష్ణుడుతోపాటు మరికొందరు అవకాశం కోసం చంద్రబాబుపై ఒత్తిడి పెడుతున్నట్లు సమాచారం.

సొంత ప్లానుకు వింత మార్పు

(మొదటిపేజీ తరువాయి)

గురిచేస్తుంది. ప్రిమిసెస్‌ను అలాట్ చేసే సమయంలోనే ప్లాట్ ఓనర్ నుంచి అండర్ టేకింగ్ లెటర్ తీసుకొంటారు. గ్రీన్‌బెల్ట్, రహదారులు, డ్రైన్లపై ఎటువంటి బిల్డింగ్ యాక్టివిటీ చేయరాదని, ఒక వేళ చేస్తే అలాట్‌మెంట్ రద్దుచేస్తామన్నది దాని సారాంశం. అయితే కంచె చేనుమేసిన చందంగా జెడ్‌ఎం యతిరాజులు వ్యవహరించడంతో కొండగెడ్డ కాస్త ప్లాటుగా మారిపోయింది. ప్రస్తుతం సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ నగరంలో జరుగుతుంది. దీనికి దేశ,విదేశీ ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు హాజరుకానున్నారు. 40ఏళ్ల అనుభవం గడించిన ఎపిఐఐసి లక్షకోట్ల పెట్టుబడుల సేకరణ లక్ష్యంతో ముందుకు సాగుతున్న తరుణంలో ఇటువంటి అడ్డగోలు వ్యవహారం వెలుగు చూడటం పలువుర్ని ఆందోళనకు గురిచేస్తుంది. అలాగే రాష్ట్ర పరిశ్రమల శాఖకు చెందిన ఉన్నతాధికారులు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి ఎన్ అమర్‌నాథరెడ్డి నగరంలోనే ఉన్నారు. ఇదే తరుణంలో జెడ్‌ఎం వ్యవహారం వెలుగుచూడం పలువుర్ని ఆశ్చర్యంలో ముంచెత్తుతుంది. తానే స్వయంగా రూపొందించిన జోనల్‌డెవలప్‌మెంట్ ప్లాన్‌కు తానే విఘాతం కల్గించేందుకు పురికొల్పిన పరిస్థితులపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. పరిశ్రమల ప్రోత్సాహానికి రాష్ట్ర అధికారిక నోడల్ ఏజెన్సీగా ఉన్న ఎపిఐఐసిలో ఈ సంఘటన చోటుచేసుకోవడం ఆందోళన కల్గిస్తుంది. ప్లాటు ఓనర్‌కు మేలు చేసేందుకు జెడ్ యత్నించడం కారణంగా కొండగెడ్డ అక్రమణలకు గురవుతుంది. ఇది కాస్త ఎపిఐఐసి పరువును గెడ్డలో కలిపేస్తుంది. అలాగే నీటి ప్రవాహం రేపటి రోజున రోడ్డెక్కితే జనం ఆందోళనకు దిగక మానరు. అలాగే ఎపిఐఐసిపై కోర్టు మెట్లెక్కే పరిస్థితిని స్వయంగా జెడ్‌ఎం కల్గించడం దురదృష్టకరం.

ఆత్మవిశ్వాసంతో మందుకు నడవాలి

సెయింట్ జోసఫ్ కళాశాల ఉత్సవాల్లో ఆచార్య కె.రామ్మోహనరావు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జ్ఞానాపురం సెయింట్ జోసఫ్ మహిళా కళాశాలలో పీడ్కోలు ఉత్సవం ఉల్లాసభరిత వాతావరంలో వైభవంగా జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏయూ ఆర్ట్స్,కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ్మోహనరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో విలువలను మరువకుండా అన్ని రంగాల్లో ముందజలో వుండాలని కోరారు. హైదరాబాద్ నుంచి వచ్చిన యూఎస్ కాన్సులేట్ జనరల్ ప్రియ, సాంస్కృతిక సంబంధాల శాఖ సహాయకులు టి సెంథిల్‌కుమార్‌లు మాట్లాడుతూ చదువులోనూ, వృత్తిలోనూ విజయం సాధించడానికి సానుకూల దృక్పదం ఎంతో తోడ్పడుతుందని, ఎట్టిపరిస్థితుల్లోను నిరాసకు అవకాశం ఇవ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సలహాదారులు డాక్టర్ రమణి, డాక్టర్ సుధ, డాక్టర్ మాణిక్యకుమార్, పావని, ఓగయాని, శ్రీవాణి, ఎల్సీ, షరీల్, విజయలక్ష్మి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహూతలను అలరించాయి

మరో ఎగవేత ఆణిముత్యం

(మొదటిపేజీ తరువాయి)

రంగ బ్యాంకు పడటం పలు ప్రశ్నల్ని రేకెత్తిస్తోంది.ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్(ఓబీసీ) రూ. 389 కోట్ల మేర మనీ లాండరింగ్‌కు పాల్పడ్డాడన్న ఆరోపణలపై సంస్థపైనా, డైరెక్టర్లపైనా కేసు నమోదైంది.వివరాల్లోకి వెళ్తే ఢిల్లీకి చెందిన వజ్రాల ఎగుమతిదారుడు ద్వారకా దాస్ సేథ్ అక్రమ లావాదేవీలతో భారీ ఎత్తున ప్రభుత్వ రంగ బ్యాంకు ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ కు కుచ్చుటోపీ పెట్టాడు. ఈ విషయాన్ని ఆలస్యంగా గమనించిన బ్యాంకు సీబీఐకు ఫిర్యాదు చేసింది. దీంతో ద్వారకా దాస్ సేథ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పై సీబీఐ కేసు నమోదు చేసింది. డైమండ్ వ్యాపారి నిరవ్ మోదీ, మెహల్ చోక్సిల తరహాలోనే ఓబీసీలో 2007-2012 మధ్య కాలంలో ద్వారకా దాస్ రూ.389.85 కోట్లు మోసానికి పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో సంస్థలోని మొత్తం డైరెక్టర్లు సభా సేథ్, రీటా సేథ్, కృష్ణ కుమార్ సింగ్, రవి సింగ్‌పై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. వీరితోపాటు ద్వారకా దాస్ సేథ్ సెజ్ ఇన్‌కార్పొరేషన్ అనే మరో సంస్థను కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. కంపెన్‌సేటర్స్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసీ)ల ద్వారానే మోసానికి పాల్పడినట్టు బ్యాంకు ఆరోపించింది. ఈ సంస్థ కూడా ఉనికిలో లేని సంస్థలపేర్లతో వ్యాపార లావాదేవీలు చేసినట్టు చెప్పింది. కాగా బ్యాంకు ఆరు నెలల క్రితమే సీబీఐకి ఫిర్యాదు చేయడం గమనార్హం.

ఇదేనా నిఘా

(మొదటిపేజీ తరువాయి)

వస్తున్నారు. వారికి తోడు విదేశీయులు కూడా వస్తున్నారు. అలాంటి సమయంలో ఎంత గస్తీ ఉండాలి. నగరాన్ని జల్లెడ పట్టేయాలి. కానీ పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. రహదారులపై దొంగలు దర్జాగా,ధీమాగా తిరుగుతున్నారు. నగర పోలీసు అధికారులు చూస్తేనేమో సీసీ కెమెరాలు పెడుతున్నాం...గస్తీ బలగాల సంఖ్య పెంచుతున్నాం..చీమ చిటుక్కుమన్నా అదెక్కుడుందో పట్టేస్తాం అంటున్నారు. కానీ క్షేత్రస్థాయిలో చూస్తే ప్రజలు అంత సురక్షితంగా లేరనే చెప్పుకోవాలి. నగరంపై పోలీసు నిఘా సన్నగిల్లిందనే దానికి తాజాగా నెలకొన్న ఉదంతం సాక్ష్యంగా నిలుస్తోంది. నగరంలోని మర్రిపాలెం ఉడాలేఅవుట్ పీఎఫ్ కార్యాలయం సమీపంలో ఉన్న ఒక గంధం చెట్టును శుక్రవారం అర్ధరాత్రి కొందరు దొంగలు ఎత్తుకు పోయారు. సుమారు 8లక్షల రూపాయల విలువ చేసే ఆ వృక్షాన్ని దుండగులు ఎలక్ట్రిక్ కట్టర్‌తో నరికి పట్టుకుపోయారు. రాత్రి 1 నుంచి 2గంటల మధ్యలో ఈ సంఘటన చోటు చేసుకుంది. అయితే అప్పటికే శబ్దాలను గమనించిన సెక్యూరిటీ సిబ్బంది ఆ ప్రాంతంలో కలియదిరిగారు.ఇంతలో మళ్లీ దొంగలు అటుగా రావడంతో ముందుగా వారు 100నెంబరుకు ఫోన్ చేశారు. ఆ సమయంలో అటు నుంచి పోలీసుల సత్వరంగా ఫిర్యాదు స్వీకరించి సంబంధిత స్టేషన్ సిబ్బందిని పంపించాల్సింది పోయి ఎక్క ప్రశ్నలు అడిగి ఫోన్ పెట్టేశారు. ఆ తర్వాత సెక్యూరిటీ సిబ్బంది వారిని వెంబడించి పట్టుకునే ప్రయత్నం చేయగా ఇంతలో వారు జాతీయ రహదారి వైపునకు పారిపోయి పరారయ్యారు.

తర్వాత ఫోనే ఎత్తలేదు...

కాసేపటి తర్వాత మళ్లీ సెక్యూరిటీ సిబ్బంది 100కు డయల్ చేయగా కనీసం ఫోన్ కూడా ఎత్తలేదు. దాంతో వారికి ఏమీ అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఏ సమయంలో అయినా పోలీసు సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు పెట్టిన టోల్ ఫ్రీ నెంబరు అది. మరి అలాంటి నెంబరుకు ఫోన్ చేస్తే స్పందన లేకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు 100 నెంబరు చెప్తే కొంత మందికి హడల్...ఇంకొంత మందికి ధైర్యం. ఏ కష్టం వచ్చినా ఆ నెంబరుకు ఫోన్ చేస్తే ఖాకీలు వచ్చి కాపడతారనేది ఒకప్పటి నమ్మకం. కానీ ఇప్పుడు ? పరిస్థితి అది కాదు. 100కి డయల్ చేస్తే ఎవరో వస్తారని ఎదురు చూడడం తప్పితే నిజానికి ఎవరూ రారు. అంతెందుకు రాత్రి సమయంలో ఆ నెంబరుకు ఫోన్ చేస్తే కనీసం లిఫ్ట్ చేసే నాథుడే కరువయ్యాడు.దాంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రాత్రి గస్తీ పోలీసులు ఏం చేస్తున్నారు...

100కి డయల్ చేయడం, వారు స్పందించకపోవడం పక్కన పెడితే రాత్రి గస్తీ విధుల్లో ఉన్న పోలీసులు ఏం చేస్తున్నారనేది కూడా ప్రశ్నే. ఎన్ఏడీ కూడలికి అత్యంత సమీపంలో ఉడడం, ముఖ్యమైన కార్యాలయాలు ఉన్న మర్రిపాలెంపైనే నిఘా కొరవడిందంటే శివారు ప్రాంతాల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
ఆదివారం 25-2-2018

నిఖిల్ పక్కన హీరోయిన్ మారింది

హీరో నిఖిల్ కెరీర్ లా చాలాకాలం గ్యాప్ తరవాత రీమేక్ సినిమా చేశాడు. కన్నడలో సూపర్ హిట్ అయిన కిరాక్ పార్టీని తెలుగులో వెర్షన్ లో నటించాడు. ఈ సినిమా రిలీజుకు సిద్ధమవవుతోంది. కిరాక్ పార్టీ తరవాత కూడా నిఖిల్ మళ్లీ రీమేక్ సినిమాయే చేయబోతున్నాడు. తమిళంలో హిట్టయిన కణితన్ మూవీలో నటిస్తున్నాడు. కణితన్ రీమేక్ లో హీరోయిన్ గా ఎవరిని తీసుకోవాలనే దానిపై ఆ సినిమా టీం చాలారోజులుగా కుస్తీ పడుతోంది. హలో సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన మళయాళ కుట్టి కళ్యాణి ప్రియదర్శన్ ను హీరోయిన్ గా చేస్తోందని మాట వినిపించింది. ఆమె పేరు అఫీషియల్ గా అనౌన్స్ చేయడమే ఇక మిగిలింది అనుకుంటున్న తరుణంలో అనూహ్యంగా కొత్త భామ తెరపైకొచ్చింది. అర్జున్ రెడ్డితో అందరి గుండెల్ని కొల్లగొట్టిన బ్యూటీ షాలినీ పాండే ను ఈ ఛాన్స్ వరించిందనేది లేటెస్ట్ న్యూస్. ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్న టి.ఎన్.సంతోష్ ఇప్పటికే షాలినీ పాండేను కలిసి సబ్జెక్టు వినిపించాడని తెలుస్తోంది.



హరీష్-రవితేజల న్యూ ప్రాజెక్ట్ షురూ



అర్జెంటుగా సినిమా తీసి బంపర్ హిట్ కొట్టి తానేంటో నిరూపించుకోవాలని బాగా ఆరాటపడుతున్నా డైరెక్టర్ హరీష్ శంకర్. ఎన్నో ఆశలతో స్టయిలిష్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా తీసిన దువ్వాడ జగన్నాథమ్ బాక్సాఫీసు పెద్దగా ఆకట్టుకోలేక పోయింది. దానికితోడు ఈ సినిమాను రకారకాల వివాదాలు చుట్టుముట్టాయి. దీంతో తనపై వచ్చిన విమర్శలకు బదులు చెప్పాలన్న పట్టుదలతో ఈసారి హరీష్ శంకర్ మాస్ ఎంటర్ టెయినర్ కథతో సీటీమార్ సినిమా ప్లాన్ చేశాడు. ఇది కూడా అల్లు అర్జున్ తోనే డైరెక్ట్ చేద్దామని ముందుగా అనుకున్నప్పటికీ ఇప్పుడు మనసు మార్చుకుని మాస్ మహారాజా రవితేజతో తీయడానికి రెడీ అవుతున్నాడనేది లేటెస్ట్ టాక్. రవితేజ.. హరీష్ శంకర్ ల మధ్య మంచి రిలేషన్ ఉంది. వీళ్లిద్దరి కాంబినేషన్‌లో ఇప్పటికి షాక్.. మిరపకాయ్ సినిమాలు వచ్చాయి. వీటిలో మిరపకాయ్ బంపర్ హిట్ కొట్టింది. చాలా రోజుల రవితేజను మళ్లీ పూర్తిస్థాయి ఊరమాస్ క్యారెక్టర్ లో చూపించే విధంగా ఈ సినిమా ఉంటుందని మాస్ మహారాజా సన్నిహితులు చెబుతున్నారు. రవితేజ లేటెస్ట్ ఫిలిం టచ్ చేసి చూడు థియేటర్లలో ప్రేక్షకులను ఏ మాత్రం ఆకట్టుకోలేక పోయింది. దీంతో మాస్ ప్రేక్షకులను ఆకట్టుకునే సినిమా కావడంతోనే రవితేజ కూడా సీటీమార్ సినిమాకు ఓకే చెప్పాడని తెలుస్తోంది. అతడి సూచనల మేరకు హరీష్ శంకర్ స్క్రిప్ట్ కు తుదిమెరుగుల దిద్దే పనిలో పడ్డాడు. సమ్మర్ నాటికి సినిమా షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశముంది.

క్రేజీ ప్రాజెక్ట్‌లో వరుణ్‌తేజ్




రొటీన్ కథలకు భిన్నంగా తొలి అడుగులోనే ఘాజీ లాంటి సినిమా తీసి అందరి ప్రశంసలు అందుకున్నాడు డైరెక్టర్ సంకల్ప్ రెడ్డి. దేశభక్తి నిండిన కథాంశం కావడంతోపాటు ఒక సబ్ మెరైన్ లో సాగే (అండర్ వాటర్) తొలి సినిమాగా ఘాజీ ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది. ఈ మూవీలో అందరినీ ఆకట్టుకుంది సబ్ మెరైన్ సెట్. అసలైన సబ్ మెరైన్ కు ఏమాత్రం తీసిపోని విధంగా సెట్ వేయడమంటే సామాన్యమైన విషయమేం కాదు. కానీ లిమిటెడ్ బడ్జెట్ లోనే బ్రహ్మాండమైన సెట్ వేసి అందరినీ మెప్పించారు. డైరెక్టర్ సంకల్ప్ ఘాజీ తరవాత రెండో అడుగులోనూ వైవిధ్యమైన కథనే ఎంచుకున్నాడు. ఈసారి అంతరిక్షం సాగే కథతో సినిమా తెరకెక్కించబోతున్నాడు. ఫిదా.. తొలిప్రేమతో వరస హిట్లతో జోరుమీదున్న మెగా హీరో వరుణ్ తేజ్ ఇందులో హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమా కోసం జార్జియా దేశంలో స్పేస్ స్టేషన్ సెట్ వేస్తున్నారు. ఓ టీం ప్రస్తుతం ఆ సెట్ వేసే పనిలోనే బిజీగా ఉంది. ఘాజీ లాగే ఇందులోనూ ఈ సెట్ చాలా కీలకం కానుంది. అచ్చు స్పేస్ లా కనిపించేందుకు ప్రత్యేకంగా చాలా జాగ్రత్తలే తీసుకుంటున్నారు.

అమావాస్యలో నర్గీస్‌ఫక్రి



రన్ బీర్ కపూర్ రాక్ స్టార్ మూవీ తో అరంగేట్రం చేసిన నర్గీస్‌ఫక్రికి బాలీవుడ్ లో బాగానే క్రేజ్ ఉంది. హౌస్ ఫుల్ 3 – బాంజో లాంటి సినిమాలలో ముఖ్య పాత్రలు పోషించిన ఈమె సల్మాన్ ఖాన్ కిక్ సినిమాలో ఒక పాట లో కూడా దర్శనమిచ్చింది. తన అందంతో అందరిని ముగ్దులు చేసిన నర్గీస్ ఇప్పుడు ఒక దెయ్యం సినిమాలో నటించబోతోంది. ఎప్పుడో 2016 లో కనిపించింది స్క్రీన్ పైన. ఇప్పుడు మళ్లీ రెండేళ్ల తర్వాత రాబోతోంది. 'అమావాస్' అనే టైటిల్ తో త్వరలో మన ముందుకు రాబోతోంది. ఇప్పటిదాకా ఎప్పుడు నర్గీస్ ఇలాంటి సినిమాలలో నటించలేదు. భూషణ్ పటేల్ దర్శకత్వం వహిస్తున్న ఈ దెయ్యం సినిమా లో సచిన్ జోషి ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు. ప్రస్తుతం సినిమా యూనిట్ మొత్తం 35 రోజులు సాగే షెడ్యూల్ కై లండన్ వెళ్లారని సమాచారం. ఇప్పటికే రాగిణి ఎం.ఎం.ఎస్ 2 – ఏలోన్ – 1920 ఈవిల్ రిటర్న్స్ లాంటి సినిమాలతో మనల్ని భయపెట్టిన భూషణ్ కుమార్ ఇప్పుడు మళ్లీ అందాల భామ నర్గీస్ తో బయపెట్టబోతున్నాడు. కేవలం తన బికినీ లుక్కులతో.. క్లీవేజ్ లుక్కులతో కవ్వించే నర్గీస్ ఫక్రీ.. అసలు యాక్టింగ్ పరంగా ఎప్పుడూ మనల్ని ఇంప్రెస్ చేసిందే లేదు. మరి అమావాస్యలో నర్గీస్ దెయ్యంగా కనిపిస్తుందా లేదంటే దెయ్యంచే పీడించబడే అమ్మాయిగా కనిపిస్తుందో తెలియదు కాని.. ఈమెకు భారీ బ్రేక్ రావడానికి ఇదొక్కటే చివరి అవకాశం. చూద్దం ఏమవుతుందో.

హర్షవర్ధన్ రానే కొత్త చిత్రం



తకిటతకిట సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన తెలుగబ్బాయి హర్షవర్ధన్ రానే. ఈ రాజమండ్రి కుర్రోడు హీరోగా సక్సెస్ కాకపోయినప్పటికీ ఇతర స్టార్స్ సినిమాల్లో కీలక పాత్రలు చేశాడు ఒక్క టాలీవుడ్ లోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా నటించి తన సత్త చాటుకున్నాడు. హీరోగా కాకపోయినా తనదైన శైలిలో నటిస్తూ నటనాపరంగా మంచి మార్కులే అందుకుంటున్నాడు. అయితే ఈ యాక్టర్‌కి హీరోగా కూడా కొన్ని ఆఫర్స్ వస్తున్నాయి. కానీ హర్షవర్ధన్ మాత్రం వెంటనే ఒప్పుకోవడం లేదు. అయితే గత కొన్ని నెలల క్రితం రచయిత శ్రీధర్ సీపాన చెప్పిన ఒక కథ నచ్చడంతో ఈ యువ నటుడు వెంటనే ఒకే చెప్పాడు. ప్రీ ప్రొడక్షన్ వర్క్ని కూడా స్టార్ట్ చేశారు. ఆ ప్రెజెక్ట్ కి బృందావనమండి అందరిది అనే టైటిల్ ను కూడా సెట్ చేశారు. అయితే రీసెంట్ గా హర్షవర్ధన్ సినిమా లో నుంచి సడన్ గా తప్పుకున్నాడు అని తెలుస్తోంది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

సంచలన వార్తాపత్రిక
లీడర్

జీసీసీ నుంచి శ్రీశైలానికి కుంకుమ

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల గిరిజన కార్పొరేషన్ నుంచి శ్రీశైలం భ్రమరాంబిక ఆలయానికి ప్రతీ నెల మూడు టన్నుల కుంకుమ పంపడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని జీసీసీ మేనేజర్ ఎ.నమశ్శివాయ శనివారం ఉదయం తెలిపారు. పసుపు కుంకుమతో పాటు తేనె, చింతపండు కూడా పంపుతున్నామని అన్నారు. ఇప్పటి వరకు 45లక్షల వ్యాపారం జరిగింది. జీసీసీ ద్వారా మరికొన్ని దేవాలయాలకు పసుపు, కుంకుమ పంపే ఏర్పాట్లు చేస్తున్నామని నమశ్శివాయ తెలిపారు.

విశాఖపట్నం ఆదివారం 25-2-2018

ఏపీకి ప్రత్యేక హోదా సాధించడమే వైసీపీ ధ్యేయం

ఎంపీపీ గౌరీలక్ష్మి, వైసీపీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గౌరిలక్ష్మి

మునగపాక, న్యూస్‌లీడర్:
ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించడమే వైసీపీ ధ్యేయమని, దీనికోసం పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న పోరాటానికి తామంతా అండగా ఉంటామని ఎంపీపీ దాసరి గౌరిలక్ష్మి, వైసీపీ నాయకులు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ ఛాంబర్‌లో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ విభజించే సమయంలో ఏపీకి ప్రత్యేక 5 ఏళ్లపాటు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అంటే అప్పట్లో ప్రతిపక్షంలోఉన్న నరేంద్ర మోదీ, చంద్రబాబులు ఐదేళ్లుకాదు 10 ఏళ్లు ఇస్తామన్నారని, వెంకయ్యనాయుడు అయితే మేము అధికారంలో వస్తే 10 ఏళ్లుకాదు 15 ఏళ్లు ఇస్తామని ప్రకటించారన్నారు. అయితే ఎన్నికల తరువాత కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చాయని, తీరా వచ్చిన తరువాత హోదా కాదు ప్యాకేజీ ఇస్తామని కేంద్రం చెప్పడం దానికి సీఎం చంద్రబాబుకూడా మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం ఏపీకి ప్యాకేజీలు వద్దు హోదానే ముద్దు అనే నినదాదంలో జగన్ ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసనలు చేపడుతున్న నేపథ్యంలో ప్రజలంతా జగన్ వైపే చూస్తున్నారనే విషయం గ్రహించిన చంద్రబాబు ప్రత్యేక హోదా కావాలని 4 ఏళ్ల తరువాత చెబుతూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. ప్యాకేజీ అయితే చంద్రబాబుకే మేలు జరుగుతుంది తప్ప ప్రజలకు ఒరిగేదిమిలేదని, ప్రత్యేక హోదా అయితే అన్నివర్గాలు, అన్నిరంగాల వారికి ఎంతో మేలు జరుగుతుందని జగన్ గ్రహించే పోరాటం చేస్తున్నారని, హోదా ఎంతదాకా వెళ్లేందుకైన మా నాయకుడు జగన్, పార్టీ సిద్ధంగా ఉందని దీనికి మా పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ మళ్ల నాగసన్యాసిరావు, దొడ్డి వరహా వెంకట సత్యనారాయణ, ఎంపీటీసీ రాజాన రూపావతి, సర్పంచ్ సన్యాసిరావు, వైసీపీ నాయకులు దాసరి అప్పారావు, సరాలశెట్టి సూర్యనారాయణ, శరగడం జగన్నాథరావు, మొల్లేటి శంకర్, రాజాన బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధి పనుల్లో వివక్ష చూపలేదు

మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:
నర్సీపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల్లో ఎలాంటి వివక్ష చూపడం లేదని మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ భవనాలు, మంచినీటి పథకాలు కొన్ని కోట్లతో అమలు చేశామని వెల్లడించారు. నాలుగు సంవత్సరాల్లో వందల కోట్లతో అభివృద్ధి చేసిన కొందరి అవగాహన రహిత్యం వల్ల జరుగుతున్న ప్రచారం మనస్థాపం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సీపట్నంకు ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ.93కోట్లతో సమగ్ర మంచినీటి పథకం వెల్లడైందన్నారు. అలాగే జిప్లస్3 ఇళ్ల నిర్మాణానికి మార్చి 4వ తేదీన మంత్రి అయ్యన్నపాత్రుడు భూమిపూజ చేస్తున్నారని తెలిపారు. ఈ కాంట్రాక్టు టాటా కంపెనీకి ఇవ్వడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామనితెలిపారు. పట్టణంలో 2,592 మంది మంజూరైన ఇళ్ల స్థలాల్లో కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొందరికి రద్దు కావడం జరిగిందని, దీనిపై అపోహలు వద్దని విచారణ చేసి వీరిలో అర్హులైన వారికి కూడా జిప్లస్2 పథకంలో ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. అనుమానం ఉన్న వ్యక్తులు కౌన్సిలర్లను కలిసి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చునని చెప్పారు. నర్సీపట్నంలో ఇళ్ల పన్నులకు సంబంధించి ట్యాక్స్‌పేయర్స్ అసోసియేషన్ చేస్తున్న ఆందోళనకు తాము కూడా నైతికంగా మద్దతు ఇస్తున్నామన్నారు. ప్రజలకు భారంగా మారిన ఇళ్ల పన్నులు తగ్గిస్తే అందరికి మంచిదేనని అన్నారు. అంతేకానీ మున్సిపాలిటీ పాలకవర్గాన్ని బ్లాక్‌మెయిల్ చేసే చర్యలకు దిగితే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన జోనల్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని వైసిపి కౌన్సిలర్ తమరాన నాయుడు చేసిన ప్రతిపాదనకు మున్సిపాలిటీ ఆమోదం తెలిపింది. మున్సిపల్ చైర్ పర్సన్ చింతకాయల అనిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిడిపి వైసిపి కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు

అన్యాయంగా నా ఉద్యోగాన్ని తొలగించారు



మాట్లాడుతున్న పార్వతీ

మాడుగుల, న్యూస్‌లీడర్: 26 సంవత్సరాల నుంచి అంగన్వాడీ కార్యకర్తగా పనిచేస్తూ గ్రామస్తుల దగ్గర మంచిపేరు సంపాదించి చిన్నారుల చదువుపట్ల శ్రద్ధ చూపించిన తనను అన్యాయంగా విధుల నుంచి తొలగించారంటూ జేడీపేట గ్రామానికి చెందిన అంగన్వాడీ కార్యకర్త రాపాక పార్వతీ శనివారం 'న్యూస్‌లీడర్' ముందు బోరున విలపించారు. మాడుగులలో ఆమె మాట్లాడుతూ కొంత మంది కుట్ర కారణంగా తన ఉద్యోగం పోయిందన్నారు. ప్రస్తుతం పక్షపాతం, కిడ్నీ కారణంగా అనారోగ్యంపాలై భర్త చనిపోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తనను ఈ విధంగా చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు దృష్టికి తీసుకెళ్లామని ఆయన అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని మాట ఇచ్చారని ఆమె అన్నారు. హైకోర్టులో దావా వేస్తానని ఆమె అన్నారు. తన పరిస్థితి గమనించి అధికారులు తనను ఆదుకోవాలని ఆమె కోరారు.

25న ఉపమాక వెంకన్న కల్యాణోత్సవాలు



నక్కపల్లి, న్యూస్‌లీడర్:
ఉత్తరాంధ్ర భక్తుల కొంగు బంగారంగా ఉన్న ఉపమాక వెంకన్న కళ్యాణోత్సవాలు ఆదివారం నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయి. శనివారం రాత్రికి అంకుర్పారణతో మొదలయ్యే ఈ కళ్యాణ వేడుకలు మార్చి నాలుగు వరకు జరుగుతాయి. దీనికి సంబంధించి తిరుమల తిరుపతి దేవ స్థానం ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ కళ్యాణోత్సవాకు సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ఆదివారం తెల్లవారుజామున జరిగే కళ్యాణోత్సవాలను భారీ స్థాయిలో నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. 24వ తేదీ సాయంత్రం వార్షిక కళ్యాణోత్సవాల ప్రారంభ సూచికగా అంకురార్పణ చేయనున్నారు. ఉత్సవ మూర్తులను హంస వాహనంపై తిరువీధిసేవ ఉంటుందని ఆలయ ఇన్‌స్పెక్టర్ సి.చంద్రశేఖర్ తెలిపారు.

భక్తులకు ఇబ్బందులకు చర్యలు
నర్సీపట్నం ఏఎస్పీ అరీఫ్ హాఫీజ్

ఆదివారం నుంచి ప్రారంభం కానున్న ఉపమాక వెంకన్న కళ్యాణోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్న నర్సీపట్నం ఏఎస్పీ కె.అరీఫ్ హాఫీజ్ శనివారం ఆయన ఉపమాక ఆలయం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు వచ్చే భక్తులు భగవంతుడిని దర్శించుకోవడానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ ఉత్సవాలకు భారీ స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ముఖ్యంగా మహిళలు తమ సామన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. ఉపమాక ముఖద్వారం నుంచి రెండు చక్రాల వాహనాలకు మాత్రమే ప్రవేశం ఉంటుందని ఆయన అన్నారు. 120 మంది పోలీసు సిబ్బంది, ముగ్గురు సీఐలు, 14మంది ఎస్ఐలు, 80మంది హోంగార్డులు, 120 మంది వాలంటీర్లను నియమించామని ఏఎస్పీ తెలిపారు, నక్కపల్లి హైస్కూలు ప్రక్కన గల రోడ్డు నుంచి ఒక మార్గాన్ని, మనబాలవానిపాలెం గ్రామం నుంచి మరో మార్గాన్ని ప్రవేశించుటకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. భక్తులు వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగు ఏర్పాటు చేశామని ఏఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి ఎస్ఐ సింహాచలం,ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్, ఆలయ సూపరింటెండెంట్ రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:శ్రీ వివేకానంద చారిటబుల్ ట్రస్టువారి ఆధ్వర్యంలో భారత వికాస పరిషత్ నిర్వహణలో పట్టణంలోని బీఆర్ అంబేద్కర్ జీవీఎంసీ హైస్కూల్‌లో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ ఇఎన్‌టీ నిపుణులు కె.విష్ణుమూర్తి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే ప్రముఖ గైనకాలజిస్టు కె.సత్యవతి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో ఏ విధంగా రాయాలనే విషయాలపై అవగాహన కల్పించాలరు. మంచి ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వై.కేశవరావు, హెచ్ఎం ఆళ్ల ఓంరాము పాల్గొన్నారు.

వెంకన్న సన్నిదిలో విద్యార్థుల హాల్‌టిక్కెట్లు

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:
మండలంలోని వడ్డాది వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విద్యార్థులు పూజలు జరిపారు. ఇంటర్‌మీడియెట్ విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లు అందుకున్న తర్వాత నేరుగా గిరిజాంబగిరికి చేరుకుని శ్రీవారి పాదాల వద్ద తమ హాల్‌టిక్కెట్లు ఉంచి పూజలు జరిపారు. వచ్చే నెల 1 వతేదీ నుండి వీరు పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్నారు.

ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాట్లపై సిఐ సమీక్ష

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: వడ్డాది వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలకు సమయం దగ్గర పడుతుండడంతో శనివారం చోడవరం సిఐ ఎం.శ్రీనువాసరావు ఆలయానికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవాల నిర్వహణ, బందోబస్తు ఏర్పాట్లపై దేవస్థానం చైర్మన్ దొండా కన్నబాబుతో చర్చించారు. టిక్కెట్లు కౌంటర్ల ఏర్పాటు, క్యూలైన్లపై సమీక్షించారు. ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. స్థానిక ఎస్ఐ కృష్ణారావు, మాడుగుల ఎస్ఐ ధనుంజయ్, వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు, కె.జనార్దనరావు పాల్గొన్నారు.

చిన్నారులపాలిట వరం అంగన్వాడీ కేంద్రం

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల అంగన్వాడీ కేంద్రం ఏడు సెంటర్‌లో అంగన్వాడీ టీచర్ లంక వరలక్ష్మి 14మంది చిన్నారులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించేందుకు ఐసీడీఎస్ పీవో జి.అనంతలక్ష్మి ఆదేశాల మేరకు కృషి చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సెంటర్‌లో చదువుతున్న చిన్నారులకు 14మందికి కుర్చీలు ఏర్పాటు చేయడంతో కుర్చీల్లోనే కూర్చొని చదువుతున్న చిన్నారుల చూసి తల్లిదండ్రులు ఎంతో ఆనందపడుతున్నారని వరలక్ష్మి తెలిపారు. కార్పొరేట్ విద్య కోసం తల్లిదండ్రులు పిల్లలను కాన్వెంట్‌కు పంపించి చదివిస్తున్న సందర్భంగా చిన్నారులను అంగన్వాడీ సెంటర్‌లో చదువుకునేందుకు ఈ విధమైన ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె అన్నారు. ప్రస్తుతం ఈ సెంటర్‌లో రేషన్ సరుకులు నిలువ చేయదానికి న్యాయవాది శ్రీనాథు ప్రసాదరావు గదులకు మరమ్మతులు చేయించారని ఆమె తెలిపారు. మరికొంత మంది కుర్చీలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది కె.చిన్నమ్మలు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాయే సంజీవని

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:
నవ్యాంధ్ర ప్రదేశ్‌లో యువతకు ఉపాధి, ఉద్యోగవకాశాలు ఏర్పడాలంటే ఖచ్చితంగా ప్రత్యేకహోదా సాధించుకోవాలని వైకాపా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. మండలంలోని వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రత్యేకహోదా అంశంపై ఆయన విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రత్యేకహోదా వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాదానాలు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక హోదా సంజీవని లాంటిదని అన్నారు.రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తే ప్రత్యేక హోదా సాధించుకోవచ్చున్నారు. ప్రదాని పార్లమెంటులో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నామన్నారు.ప్రత్యేక హోదా వస్తే విశాఖ జిల్లా అనేక పరిశ్రమలు వస్తాయని, తద్వారా అనేక మంది స్థానిక యువతకు ఉద్యోగవకాశాలు లభిస్తాయన్నారు. ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీల అమలకు ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గత నాలుగేళ్లుగా వివిద రూపాలలో ఉద్యమాలు చేస్తున్నారని ధర్మశ్రీ గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు కె.అచ్చింనాయుడు, తమరాన రామకోటి, దొండా శ్రీరామూర్తి, ఎస్ నానాజీ, జొన్నాడ శ్రీను, దొండా నారాయణమూర్తి, పాలిమేర కృష్ణ,వీర్ల సురేష్, వేగి మహాలక్ష్మినాయుదు, తదితరులు పాల్గొన్నారు.



కళాశాలలో మాట్లాడుతున్న ధర్మశ్రీ

ఆయన మనసే ఒక 'పూలతోట'

మాడుగుల, న్యూస్‌లీడర్:
రాత్రి పగలు కష్టపడి పనిచేసే పూల మొక్కలు, పండతోటలకు తానే స్వయంగా నీరు పోసి పెంచి వాటిపై వచ్చే ఆదాయాన్ని ఆలయాలకు విరాళాలు అందిస్తూ సంపాదించిన దాంట్లో ఆలయాలకు నిత్య అన్నదానాలకు విరాళాలు అందిస్తున్నారు మాడుగులకు చెందిన పూలతోట దుర్గా ప్రసాద్‌గా గుర్తింపు పొందిన కాండ్రేగుల దుర్గా ప్రసాద్ ప్రస్తుతం దుర్గాదేవి ఆలయం ఎదురుగా రావిచెట్టు, వేపచెట్టు కలిసి దేవతా చెట్టుగా పూజలందుకుంటున్న మహా వృక్షానికి సుమారు 50వేల రూపాయలతో పునర్నిర్మాణం పనులు ప్రారంభించారు. గత 15 సంవత్సరాల నుంచి మాడుగుల మోదకొండమ్మ అమ్మవారికి ప్రతీ రోజు 108రకాల పువ్వులను అమ్మవారికి పూజ నిమిత్తం ప్రత్యేకంగా పంపడమే కాకుండా ఉగాది దేవీ నవరాత్రులలో మోదకొండమ్మ జాతర జరిగే సమయంలో ఆలయాలకు ప్రత్యేకంగా పూలదండలు చేయించి అలంకరణ చేస్తున్నారు. శనివారం ఉదయం ఆయన మాట్లాడుతూ తాను సంపాదించిన సంపాదనలో కొన్ని దేవాలయాలకు విరాళాలు అందిస్తున్నానని 'న్యూస్‌లీడర్'కు తెలిపారు. గత నెలలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి నిత్య అన్నదానానికి రెండు లక్షల రూపాయలు విరాళం అందించానని చెప్పారు. సింహాచలంలో నిత్య అన్నదాన కార్యక్రమానికి 50వేల రూపాయలు, అన్నవరంలో నిత్య అన్నదాన కార్యక్రమానికి 50వేల రూపాయలు విరాళం అందించానని అన్నారు. మార్చి నెలలో ఉగాది రోజున తిరుపతి వేంకటేశ్వరస్వామికి నిత్య అన్నదానాలకు రెండు లక్షలు విరాళాలు అందించనున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా మోదకొండమ్మ అమ్మవారికి నిత్యపూజకు పువ్వులు పంపడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మోదకొండమ్మ ఆలయం చుట్టు ప్రక్కల ఉన్న చెట్లకు సిమెంట్ దిమ్మలు ఏర్పాటు చేయదానికి నిర్ణయించుకున్నామని చెప్పారు. ఆలయానికి వచ్చే భక్తులు చెట్ల నీడలో కూర్చొని విశ్రాంతి తీసుకోవడానికి ఈ ఏర్పాట్లు చేస్తున్నామని 'న్యూస్‌లీడర్'కు దుర్గాప్రసాద్ తెలిపారు.



కాండ్రేగుల దుర్గాప్రసాద్



గిరిజన కార్పొరేషన్ మేనేజర్ ఎ.నమశ్శివాయ



దేవతాచెట్టు చుట్టూ దిమ్మ నిర్మిస్తున్న దృశ్యం

దేవతా చెట్టుకు పూర్వవైభవం...

దేవతా చెట్టును అభివృద్ధి చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఈ విధంగా చేయడం వలన ఈ మహా వృక్షానికి మరలా పూర్వ వైభవం వచ్చే అవకాశం ఉందని గిరిజన కార్పొరేషన్ మేనేజర్ ఎ.నమశ్శివాయ అన్నారు.

కశింకోట పీహెచ్‌సీలో స్వచ్ఛ భారత్



ఆసుపత్రిని శుభ్రం చేస్తున్న మహిళలు

కశింకోట, న్యూస్‌లీడర్:
సంత్ నిరంకారి మిషన్ పూర్వ సద్గురు దేవులైన కీర్తిశేషులు బాబా హరిదేవ్‌సింగ్ 64వ జయంతి సందర్భంగా దేశంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేంద్ర ప్రభుత్వం అనుమతిలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా శనివారం కశింకోట ప్రభుత్వ ఆసుపత్రిని శుభ్రం చేసి ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. కశింకోట బ్రాంచి ముఖి అయిన కోలాటి చిదంబరరావు, సుమారు పది మంది భక్తులు ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ బి.రాజశేఖర్‌రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు.

జనావాసాల మధ్య సెల్‌టవర్ ఏర్పాటు చేయవద్దు



సర్పంచ్ భాస్కరరావుకు వినతిపత్రం అందిస్తున్న మహిళలు

మునగపాక, న్యూస్‌లీడర్:
జనావాసాల మధ్య సెల్ ఫోన్ టవర్ ఏర్పాటుకు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేదిలేదని నాగులాపల్లి గ్రామస్థులు తేల్చి చెప్పారు. మండలంలోని నాగులాపల్లి గ్రామంలో రిలయన్స్ 4జి బ్రాడ్ బ్యాండ్ సెల్ టవర్ ఏర్పాటు చేసుకొనేందుకు కంపెనీవారు గ్రామ పంచాయతీ అనుమతులకోసం ధరఖాస్తు చేసుకున్నారు. అయితే దీనిపై గ్రామస్థుల అభిప్రాయాలు తీసుకొనేందుకు శనివారం పంచాయతీ కార్యాలయంవద్ద గ్రామ సర్పంచ్ యల్లపు వెంకటభాస్కరరావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో పాల్గొన్న గ్రామస్థులంతా జనావాసాల మధ్య సెల్ టవర్ ఏర్పాటు చేయడంవల్ల పలు ఇబ్బందులు తలెత్తుతాయని దీనిని దృష్టిలో ఉంచుకొని ఇక్కడ టవర్ ఏర్పాటుకు అంగీకరించమని సభలో పాల్గొన్న వారంతా తమ అభిప్రాయాలను చెప్పారు. అలాగే నివాసాల మధ్య కాకుండా గ్రామానికి శివారు ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకొంటే తమకు అభ్యంతరంలేదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అలాగే గ్రామం మధ్యలో సెల్ టవర్ ఏర్పాటు చేయవద్దంటూ పలువురు మహిళలు, గ్రామస్థులు సర్పంచ్ భాస్కరరావుకు వినతిపత్రం అందజేశారు.

పర్యావరణాన్ని పరిరక్షించండి



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కశింకోట, న్యూస్‌లీడర్: కశింకోట ఆర్ఈసీఎస్ పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థులతో ప్రిన్సిపాల్ ఉమాశంకర్ ఆధ్వర్యంలో శనివారం హౌసింగ్ కాలనీలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. మొక్కలు నాటండి, పర్యావరణాన్ని కాపాడండి అంటూ ర్యాలీ నిర్వహించి వీధుల్లో ఉన్న చెత్తను విద్యార్థులు తొలగించారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా బహిరంగ మలవిసర్జన మానండి, వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలనే నినాదంతో కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

25న విజయరామరాజుపేటలో మోదమాంబ పండుగ

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:



మండలంలోని విజయరామరాజుపేట గ్రామంలో మోదమాంబ అమ్మవారి పండుగను ఈనెల 25వ తేదీ ఆదివారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈమేరకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే ఆలయానికి రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దారు.గ్రామమంతా విద్యుద్దీపాలంకరణ చేశారు. వీదికో సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

కిలో దాణా రూ.3.50లకే రాయితీపై సరఫరా

రోలుగుంట, న్యూస్‌లీడర్: పాడి పశువులకు అవసరమయ్యే దాణాను దాణామృతం పథకం పేరిట పశుసంవర్ధకశాఖ ప్రస్తుతం నూతనంగా అందుబాటులోకి తీసుకువచ్చిందని రోలుగుంట పశు వైద్యులు అనిల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాదారు. ప్రస్తుతం పశుదాణాను రాయితీపై అందిస్తుందని ఒక్కొక్క కేజి రూ.12.50 కాగా రాయితీపై ప్రభుత్వం రైతులకు రూ.3.50లకే అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోజుకు ఒక్కొక్క పశువుకు 12కిలోల పశుదాణా అవసరం అవుతుందని, రానున్న వేసవిలో రైతులకు ఇది పాడి రైతులకు అండగా ఉంటుందన్నారు. ఈ పథకం ప్రస్తుతం ఎస్సీ లబ్ధిదారులకు మాత్రమే అందుబాటులో ఉందని తెలిపారు. రోలుగుంట మండలానికి 6వేల టన్నులను సరఫరా చేయదానికి ప్రభుత్వం లక్ష్యంగా ఏర్పాటు చేసిందన్నారు. ఆసక్తి గల రైతులకు పశువైద్య కేంద్రాన్ని సంప్రదించి మీ సేవా కేంద్రాల్లో చలానా కట్టాలని సూచించారు.

మట్టి తవ్వకాల అడ్డగింత

రావికమతం, న్యూస్‌లీడర్:
అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలను రెవెన్యూ, రవాణా అధికారులు అడ్డుకున్నారు. వి.మాడుగులమండలం సత్యవరంలో జరుగుతున్న రోడ్డు పనులు కోసం కాంట్రాక్టర్ కిమిర రెవెన్యూ పరిధిలోని కొత్త చెరువుకు సమీపంలో రైతు అప్పికొండ అప్పలనాయుడుకు చెందిన జిరాయితీ భూమి సర్వే నెంబరు 13లో మట్టి తవ్వకాలు చేపట్టారు. తవ్వకాలకు రైతు అనుమతి ఉన్నా అక్కడ నుంచి సత్యవరం వరకు నాలుగు లారీల్లో రవాణా చేయడాన్ని బుడ్డిబందకు చెందిన స్థానికులు జిల్లా జాయింట్ కలెక్టర్ సృజనకు ఫోన్లో ఫిర్యాదు చేశారు. జేసి ఆదేశాలతో తహసీల్దార్ సిద్దయ్య గురువారం సాయంత్రం సిబ్బందితో తవ్వకాల ప్రాంతానికి చేరుకొని మట్టి తవ్వకాలను అడ్డుకున్నారు. పనులు జరుగుతున్న ప్రాంతంలో ఉన్న ఎక్స్‌వేటర్, నాలుగు లారీలను సీజ్ చేసి రావికమతం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీనిపై విచారణ చేపట్టాలని అనకాపల్లికి చెందిన భూగర్భ గనులశాఖ ఏడికి సూచించారు. దీంతో విజిలెన్స్ అధికారి శిరీష కొమిర గ్రామం వచ్చి మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఎంత మేర తవ్వకాలు చేపట్టిందని కొలుతలు తీయించారు. భూమి హక్కుదారు అప్పలనాయుడును పిలిచి విచారించారు.

పది నాణెంతో పాట్లు

రావికమతం, న్యూస్‌లీడర్: ఒక వైపు పెద్ద నోట్లు రద్దయినప్పటి నుంచి బ్యాంకుల్లో సొమ్ము లేక నానా అవస్థలు పడుతున్నాం. అవి చాలవన్నట్లు నగదు తీసుకోడానికి బ్యాంకుకు వెళ్తుంటే రోజుకో నిబంధనలతో ఆంక్షలు విధిస్తున్నారు. వీటి కారణంగా సామాన్యుల చేతిల్లో డబ్బులు ఉండటం లేదు. ఇలాంటి పరిస్థితులు రూ.10 నాణేలు చెల్లకపోవడంతో మరిన్ని ఇబ్బందులు పడుతున్నామంటూ మండలంలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రామ్‌విలాస్ పాశ్వన్ దృష్టికి ప్రత్యేక హోదా అంశం

నాతవరం, న్యూస్‌లీడర్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కేంద్ర మంత్రి రామ్‌విలాస్ పాశ్వాన్ పార్లమెంట్‌లో ప్రస్తావించాలని లోక్‌జనశక్తి పార్టీ తరఫున కోరుతామని లోక్‌జనశక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు రాజాన వీరసూర్యచంద్ర తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ప్రత్యేక హోదా లేకపోవడంతో ఏపి పడుతున్న ఇబ్బందులను పాశ్వాన్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు చెప్పారు సమస్యలన్నీ క్షుణ్ణంగా ఆయనకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఎం.రమణ, లోవరాజు ఉన్నారు.

ఘనంగా గౌరీపరమేశ్వరుల మహోత్సవం



గౌరీపరమేశ్వరులను దర్శించుకుంటున్న భక్తులు

కశింకోట, న్యూస్‌లీడర్ : మండల కేంద్రం కశింకోట వేలంపేట శ్రీగౌరీపరమేశ్వరుల మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి గౌరీపరమేశ్వరులకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మళ్ల బుల్లిబాబులు గౌరీపరమేశ్వరులను దర్శించుకున్నారు. వీరికి ఉత్సవ కమిటీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.